జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :156 పేజీలు 8 వెల : 5 గురువారం 09 ఏప్రిల్ 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV
కేబుల్ TV చానెల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల
నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489





## టిడిపి సమావేశాల నిర్వహణలో నిర్లక్ష్యం

పార్టీ నేతల తీరుపై లోకేశ్ అసహనం

పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు సన్మానం

మంగళగిరి టిడిపి కార్యాలయంలో లోకేశ్

## భవానీపూర్‌లో మమత నామినేషన్

భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు

నా జీవితం ఇక్కడే ప్రారంభం అయ్యిందని వెల్లడి



2లో..

### ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా

# రహదారుల నిర్మాణం



" ఈ ఏడాది చివరికల్లా రూ.24,502 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి కావాలి. పుష్కరాల నాటికి గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రోడ్ల మరమ్మతులు పూర్తి చేయాలి. గోదావరి జిల్లాల్లో రూ.400 కోట్లతో 531 కి.మీ పొడవైన రహదారుల అభివృద్ధి చేయాలి. అందుకోసం సాస్కీ నిధులను వాడుకోవాలి"

అమరావతి: రహదారులు, భవనాలు, రవాణాశాఖలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో రహదారుల నిర్వహణ, గుంతలు లేని రహదారులు, ఎలక్ట్రిక్ బస్సుల వినియోగంపై చర్చించారు. రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని పోర్టులు, దేశంలోని వివిధ ప్రాంతాలను కనెక్ట్ చేసేలా జాతీయ రహదారుల నిర్మాణం ఉండాలన్నారు. అని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

దాదాపు నాలుగు వేల వరకు పెరిగిన తులం ధర



## 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి

వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

### ఎక్కడ ఎన్నికలు జరిగినా

## తెలంగాణయే ఏటిఎం



ఢిల్లీకి గులంగిరీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం

కొత్త పార్టీతో సామాన్యులకు అండగా నిలుస్తాం

కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా నిలదీస్తాం

ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది

జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు

## మంత్రులపై బురదజల్లడమే బిఆర్ఎస్ పని

వారికున్న బురదను మాకు అంటించాలని యత్నం

నాదర్ గుల్, వట్టినాగులపల్లి భూములుపై నిందలు

హరీష్‌కు వాటా దక్కక పోవడంతో ఇప్పుడు విమర్శలా

మండిపడ్డ మంత్రి పొంగులేటి





# రూ.41,533.81 కోట్లు కేటాయింపు

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ

జైపూర్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

న్యూఢిల్లీ,ఏప్రిల్8(ఆర్ఎన్ఎ): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బ్జడెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. రాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ రిఫైనరీ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.



కోర్టు తీర్పు వచ్చే వరకు

## ఆగలేరా

అప్పుడే వెళ్లి రైతులను వేధించాలా

హైడ్రా తీరుపై మండిపడ్డ మందకృష్ణ మాదిగ



ఐదు రాష్ట్రాల ఎన్నికల తరవాత

## ఫోకస్

ప్రధాని మోడీ ఏం ఆలోచిస్తారో ఎవ్వరికీ తెలియదు

నితిన్ నబీని అధ్యక్షుడిని చేస్తారని ఎవ్వరూ ఊహించలేదు

మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ



విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం

తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు



ఉమ్మడి నిజామాబాద్‌లో

## పులి సంచారం

ఆందోళనకు గురవుతున్న సమీప గ్రామాల జనం

2లో..

# టిడిపి సమావేశాల నిర్వహణలో నిర్లక్ష్యం




అమరావతి: కొందరు పార్టీ నేతల తీరుపై మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తీవ్ర అసమనం వ్యక్తం చేశారు. ఇలా అయితే ఎలా అంటూ ఆగ్రహం కూడా వ్యక్తపరచారు. కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ వరుసగా నాలుగు వారాలు నిర్వహించని పలువురు నాయకులను నారా లోకేశ్ మందలించారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి వరుసగా నాలుగు వారాలు కేడర్ సమావేశాలు, గ్రీవెన్స్ నిర్వహించకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాలు నిర్వహించకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకోవాలని పార్టీ కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నారా లోకేశ్ బుధవారం టీడీపీ నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ పార్టీ నేతలపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు వారాల నుంచి కేడర్ సమావేశాలు నిర్వహించని పులివెందుల ఇన్‌చార్జ్ బీటెక్ రవి, కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, నాలుగు వారాల నుంచి గ్రీవెన్స్ నిర్వహించని ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పట్ల నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు కచ్చితంగా నిర్వహించాలని లోకేశ్ హుకుం జారీ చేశారు. ఇకముందు ఇలానే వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని లోకేశ్ స్పష్టం చేశారు. కష్టపడిన వారిని గుర్తించాలనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. నేతల పనితీరే ఇక్కడి వరకు రావడానికి కారణమని చెప్పారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తే పార్టీ వందేళ్లు ఉంటుందని తెలిపారు. 'మై టీడీపీ యాప్' టాప్ 10 ఫెర్ఫార్మర్స్‌తో మంత్రి లోకేశ్ ఆత్మీయ భేటీ అయ్యారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశర చేశారు. యాప్ సమర్థ వినియోగం పట్ల ఉత్తమ కార్యకర్తలను లోకేశ్ ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించడమే తమ సిద్ధాంతమని లోకేశ్ అన్నారు. పార్టీకి అండగా నిలిచిన వారిని ఎప్పటికీ విస్మరించేది లేదన్నారు. 'మై టీడీపీ యాప్' టాప్-10 ఫెర్మార్మర్లతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 'మై టీడీపీ యాప్' సమర్థ వినియోగం, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడంపై మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. మీ పని తీరే ఇక్కడి వరకు రావడానికి కారణమంటూ కొనియాడారు. ఉత్తమ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం మరింతగా కష్టపడాలని, టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ భరోసా కల్పించారు.

# ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఏటిఎం




హైదరాబాద్:దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. బుధవారం తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరఫున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు.

# మంత్రులపై బురదజల్లడమే బిఆర్ఎస్ పని

హైదరాబాద్: నాదర్‌గుల్ భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ఈ ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారు. భూములు పొందిన వారు నాలా కన్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీంకోర్టుకు వెళ్లారు. వాళ్లు కోర్టుకు వెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అవి ప్రభుత్వ భూములు అని చెప్పి మేం కౌంటర్ వేశాం అని అన్నారు.. ఆనాడు వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి ఇవాళ మా మీద నిందలు వేస్తున్నారు. నాదర్ గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్ రావు ఇవాళ తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. ప్రొహిబిటెడ్ భూముల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో నా కుటుంబ సభ్యులెవరూ లేరు. నా కుటుంబ సభ్యులు ఉన్నారని నిరూపించాలని సవాల్ చేస్తున్నా. వట్టి నాగులపల్లి భూముల్లోనూ హరీశ్ రావు పూర్తిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివాదాన్ని కూడా ఈ ప్రభుత్వానికి అంటగట్టారని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో అవకతవకలని ఉప ముఖ్యమంత్రిపై తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. సన్న బియ్యం పట్ల ప్రజల్లో వచ్చిన ఆదరణ జీర్ణించుకోలేక పౌర సరఫరాలో అవినీతి అంటూ మంత్రి ఉత్తమ్ పై మరో పుకారు పుట్టించారని అన్నారు. లిక్కర్ బాటిల్స్ కి వేసే స్టిక్కర్ల విషయంలో, టెండర్ల విషయంలో అవకతవకలు అంటూ లిక్కర్ విషయంలో ఎక్సయిజ్ శాఖ మంత్రి జూపల్లి మీద కూడా అదే రకంగా నిందలు వేశారని మండిపడ్డారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో చేపట్టే హ్యామ్ సిస్టంలో రోడ్ల నిర్మాణం చేపడితే... బీఆర్ఎస్ ఉనికికి ప్రమాదం వస్తుందని.. మంత్రి కోమటిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేశారని.. క్రషర్లు అంటూ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని పొంగులేటి అన్నారు. ఇలా ప్రతి మంత్రి మీద తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మీద ఉన్న బురదను ప్రభుత్వం మీద చల్లితే..వారు శుభ్రంగా ఉంటామని భ్రమలలో బతుకుతూ అసత్యాలని నిజాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును ఈ నెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై ఇప్పటికే కోర్టు వాదనలు విన్నది. బుధవారం తీర్పు వెలువరించాల్సి ఉండగా.. తీర్పును వాయిదా వేసింది. జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. అయితే, ఈ వ్యవహారంపై తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. కాళేశ్వరం అవకతవకలపై విచారణ కోసం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. ఈ జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పిటిషనర్లు పేర్కొన్నారు. తమపై అభియోగాలు మోపే ముందు, తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని వారు కోర్టుకు విన్నవించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా,

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలికితీసేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్ తన నివేదికను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే సిద్ధం చేసిందని కోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లందరికీ నోటీసులు ఇచ్చి, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్తున్నామని, కాబట్టి ఈ పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం కోరింది. చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని బెంచ్ ఇరుపక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్న తర్వాత, నేడు వెలువరించాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

# ఉమ్మడి నిజామాబాద్‌లో పులి సంచారం

**ఆందోళనకు గురవుతున్న సమీప గ్రామాల జనం**

నిజామాబాద్: కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల మధ్య పెద్దపులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. మాచారెడ్డి అటవీ ప్రాంతంలో పులి ఉందన్న సమాచారం స్థానిక గ్రామాల ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురి చేస్తోంది. కొన్ని రోజులుగా దోమకొండ, బిక్కనూర్, మాచారెడ్డిలో పులి సంచరిస్తోంది. గేదెలు, ఆవులను మేపేందుకు పశువుల కాపరులు వెళ్లగా.. ఆయా ప్రాంతాల్లో పశువులపై పెద్దపులి ఒక్కసారిగా దాడి చేస్తోంది. ఆహారం కోసం వాటిని చంపేస్తోంది. భయంతో పరుగులు తీసిన పశువుల కాపరులు.. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన అధికారులు మాచారెడ్డి అటవీ ప్రాంతాన్ని జల్లెడపడుతున్నారు. పులి కోసం ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు. నిరంతర నిఘా పెట్టి దాన్ని పట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. కెమెరాలకు చిక్కితే అనంతరం బోను ద్వారా దాన్ని బంధిస్తామని చెబుతున్నారు.

# 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి

**వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**



ఏలూరు:పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని 2027 నాటికి పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. పెనుమంట్ర మండలం మార్టేరు వ్యవసాయ పరిశోధనా సంస్థలో నిర్వహించిన 'మారుతున్న వాతావరణ పరిస్థితులు – సుస్థిర వరి వ్యవసాయం' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. గత ఐదేళ్లలో గోదావరి జిల్లాల్లో కాలువలో కనీసం మట్టి తీయలేదని అన్నారు. గత ఐదేళ్లలో చేసిన రూ. 12 లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నామని చెప్పారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను దాదాపు నెరవేర్చామని, ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, భాజపా రాజ్యసభ ఎంపీ పాకా సత్యనారాయణ, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పు వచ్చే వరకు ఆగలేరా

సంగారెడ్డి:ఐలాపూర్‌లోని సర్వే నంబర్ -1 నుంచి 220 వరకు గల 1265 ఎకరాల భూమి భూ వివాదంలో పేద రైతులను హైడ్రా ఇబ్బంది పెట్టడం సరికాదని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద భూములతో సంబంధం లేని రైతులను భయభ్రాంతులకు గురిచేయటం దారుణమని మంద కృష్ణ మాదిగ చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల్లో తీర్పు వచ్చేంతవరకు హైడ్రా అధికారులు సంయమనం పాటించాలని సూచించారు. ఈ మేరకు హైడ్రాపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్ చేశారు. బుధవారం అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని వివాదంలో ఉన్న భూముల రైతులను మంద కృష్ణ మాదిగ, హైకోర్టు అడ్వకేట్ ముఖీం పరామర్శించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడారు. కోర్టు పరిధిలో లేని భూములకు సంబంధించిన రైతుల జోలికి హైడ్రా, రెవెన్యూ అధికారులు రావొద్దని కోరారు. రైతులకు ఉన్న లీగల్ హక్కులకు భంగం వాటిల్లితే సహించబోమని హెచ్చరించారు. ఏదైనా కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా దృష్టి పెడితే ఏ సమస్య ఉండదని తెలిపారు. హైడ్రా తన పరిధిలో పనిచేస్తుందా, అతిక్రమిస్తుందా అనే అంశంపై ఒకసారి ముఖ్యమంత్రి పరిశీలించాలని అన్నారు. హైడ్రా పరిధిలో ఉన్న భూ వివాదాలు పరిష్కారానికి ప్రత్యేక కోర్టు అవసరం ఉందని చెప్పుకొచ్చారు. హైడ్రా అనవసర జోక్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు.

# ఐదు రాష్ట్రాల ఎన్నికల తరవాత ఫోకస్

హైదరాబాద్:ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రధాని మోదీ ఏం ఆలోచిస్తారో రెండో వ్యక్తికి కూడా తెలియదన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితీన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు. బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు. తెలంగాణలో హేట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు. ముస్లింలను రెచ్చగొట్టే వ్యాఖ్యలపై సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇది హేట్ స్పీచ్ కాదా? అని సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు.

# భవానీపూర్ లో మమత నామినేషన్

కోల్‌కతా: పశ్చిమబెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గం భవానీపూర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. తన జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైందని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. నామినేషన్ వేయడానికి ముందు ఖాళీఘాట్‌లోని నివాసం నుంచి అలీపుర్ సర్వే భవనం వరకు ఆమె రోడ్‌షో నిర్వహించారు. ఈ క్రమంలో ఆమె మద్దతుదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇక్కడ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఆ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 'నేను పుట్టింది, పెరిగింది భవానీపుర్‌లోనే. నా జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైంది' అని వ్యాఖ్యానించారు. మొత్తం 294 స్థానాల్లోనూ టీఎంసీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)లో భాగంగా.. పలువురి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడంపై మమత ఆందోళన వ్యక్తంచేశారు. 'ఓటర్ల జాబితా నుంచి అనేకమంది పేర్లను తొలగించడం నాకు చాలా బాధ కలిగిస్తోంది. ఓటరు తుది జాబితా ఇంకా ఎందుకు విడుదల చేయలేదో నాకు అర్థంకావడం లేదు. దీనికి వ్యతిరేకంగా మేం మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం' అని అన్నారు. భవానీపుర్ నుంచి మమత మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. దీదీకి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గం నుంచి భాజపా తన అభ్యర్థిగా సువేందు అధికారిని బరిలోకి దింపింది. ఇక, బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

# చెత్త పన్ను వేసినా తొలగిన చెత్త

## మరో 50 లక్షల మెట్రిక్ టన్నులు తొలగించాలి

## మీడియాతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి

అమరావతి: చెత్తపైనా పన్ను వేసిన గత వైసీపీ ప్రభుత్వం చెత్తను తొలగించకుండా భారీగా నిల్వలు పెట్టి వెళ్లిందని, మాజీ సీఎం జగన్, వైసీపీపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 153 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించకుండా పెండింగ్‌లో పెట్టినట్లు తెలిపారు. ఇప్పటికే 100 మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించామని... ఇంకా 50 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించాల్సి ఉందని వివరించారు. ఇకపై ఏ రోజు చెత్తను ఆ రోజు ప్రాసెసింగ్ చేసేలా సరికొత్తగా ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు పట్టాభి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 107 మున్సిపాలిటీల్లో రూ.528.65 కోట్ల వ్యయంతో ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని పట్టాభి రాం వెల్లడించారు. 5300 టన్నుల చెత్తను ప్రాసెసింగ్ చేసేలా ఫ్రెష్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రాసెసింగ్ యూనిట్ల కోసం కేంద్రం రూ.213 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.141 కోట్లు నిధులు కేటాయించినట్లు తెలిపారు. జూన్ నుంచి ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంభించేలా ఒప్పందం చేసుకున్నామన్నారు. చెత్త నుంచి ఆదాయాన్ని కూడా సమకూర్చుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కెమికల్ ఫర్టిలైజర్‌ను తగ్గించి బయో ఫర్టిలైజర్ వాడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పట్టాభి అన్నారు. ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి అతి తక్కువ ధరకే బయో ఫర్టిలైజర్లను రైతులకు అందిస్తామని తెలిపారు. బయో ఫర్టిలైజర్ అమ్మకాలలో 10 శాతం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు ఆదాయం వస్తుందన్నారు. చెత్త నుంచి రీ సైక్లింగ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. చెత్త రీ సైక్లింగ్ ద్వారా మున్సిపాలిటీలకు 10 శాతం, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు 10 శాతం చొప్పున ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 చోట్ల వేస్ట్ టు ఎనర్జీ ఎ÷-లాంట్లు ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రజలంతా తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని కోరారు. పారిశుద్ధ్యంపై పిల్లలకు అవగాహన కల్పించేందుకు 5 వేల పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో అత్యధిక స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు సాధించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెత్త సేకరణను నిరంతర పర్యవేక్షణకు రియల్ టైం డ్యాష్ బోర్డును ఏర్పాటు చేయబోతున్నామని కొమ్మారెడ్డి పట్టాభిరాం పేర్కొన్నారు.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

**దాదాపు నాలుగు వేల వరకు పెరిగిన తులం ధర**



హైదరాబాద్: యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక పడడంతో పసిడి ప్రియులకు షాక్ ఇచ్చే విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,49,840 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,37,350 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 1,12,380 దగ్గర ట్రేడ్ అయింది. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం బుధవారం 24 క్యారెట్లపై 3,980 రూపాయలు.. 22 క్యారెట్లపై 3,650 రూపాయలు.. 18 క్యారెట్లపై 2,990 రూపాయలు పెరిగింది. హైదరాబాద్ మార్కెట్‌లో ఉదయం పది గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,53,820 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,41,000 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,15,370 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఈ రోజు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండిపై పది వేలు పెరిగి 2,65,000 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల వెండిపై వెయ్యి పెరిగి 26,500 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

# ఆల్మాస్ పేట సర్కిల్ పేరును మార్చడం ఓటు బ్యాంకు రాజకీయమే -

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



కడప నగరంలోని ఆల్మాస్ పేట సర్కిల్ పేరును టిప్పు సుల్తాన్ సర్కిల్‌గా మార్చే ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ, ఈరోజు బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్ ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్ గారిని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మన విజయ్ మాట్లాడుతూ ఆల్మాస్ పేట పేరును మార్చాల్సిన అవసరం మునిసిపల్ కార్పొరేషన్‌కు ఏముందని ప్రశ్నించారు. కేవలం ఒక వర్గం ఓట్ల కోసం, వివాదాస్పద వ్యక్తుల పేర్లను కూడళ్లకు పెట్టడం ద్వారా నగరంలో అశాంతి కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధిని గాలికొదిలేసి ఇలాంటి అనవసరపు నిర్ణయాలు తీసుకోవడం తగదని, ఈ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోకపోతే బిజెపి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## గుర్తు తెలియని వ్యక్తులు చెత్త సేకరణ ట్రాక్టర్కు నిప్పు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండలంలోని సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీ గ్రామ సచివాలయం వన్ పరిధిలోని చెత్త సేకరణ టాక్టర్కు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. పంచాయతీ కార్యదర్శి మరియు పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వలన పంచాయతీ ప్రజలకు సంబంధించిన ఆస్తి కాపాడడంలో అధికారులు విఫల మైనట్లు ఆరోపణలు వెలివేలుస్తున్నాయి. గ్రామ, పట్టణాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి చెత్త సేకరణ ట్రాక్టర్ /ట్రాలీలు అత్యంత కీలకం. ఇవి తడి, పొడి చెత్తను ఇళ్ల నుండి సేకరించి డంపింగ్ యార్డులకు తరలిస్తాయి. పంచాయతీలు, మున్సిపాలిటీలు స్వచ్ఛ భారత్ మిషన్ కింద వీటిని ఉపయోగిస్తున్నాయి. ప్రతిరోజు ఉదయం చెత్త సేకరణ చేసి ఏ రోజు చెత్త ఆరోజు డంపింగ్ యార్డ్ కు చేర్చాల్సి ఉంది అయితే చెత్త ట్రాక్టర్ ట్రాలీలు ఉంచడం పట్ల చెత్త నింపి ఉన్న టాక్టర్ ట్రాలీలు కు ఎవరో నిప్పంటించారు గతంలో కూడా ఒకసారి ట్రాక్టర్ నిప్పు అంటించడంతో ట్రాక్టర్ కు ఉన్న టైర్లు పూర్తిగా కాలిపోయాయి దీనివల్ల పంచాయతీ సొమ్ము దుర్వినియోగం అయింది అదేవిధంగా పంచాయతీలో ఉన్న రిక్షాలు ఎక్కడపడితే అక్కడ దర్శనమిస్తున్నాయి కానీ గ్రామాలలో ఎవరు చెత్త సేకరణ చేయడం లేదు రిక్షాలు నిరుపయోగంగా ఉన్నాయి పంచాయతీ సోషల్ ఆఫీసర్లు ఇప్పటికైనా పంచాయతీ సొమ్ము పై బాధ్యతగా వ్యవహరించాలని పలువురు ప్రజలు సైతం కోరుకుంటున్నారు

## ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిది ఉదయం న్యూస్**



ఏప్రిల్ 08 : సిరిసిల్ల పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ వద్ద మార్కండేయ ఫార్మసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డిఎస్పీ నాగేంద్రచారి ప్రారంభించారు వేసవి కాలంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని డిఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, మరిన్ని సంస్థలు ముందుకు వచ్చి ప్రజలకు సహాయం చేయాలని సూచించారు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఫార్మసీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై కరీంనగర్ పోలీసులు ఉక్కు పాదం: కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా, నిల్వ మరియు విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని పోలీస్ అధికారులు తెలిపారు. మార్చి నెలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 120 కేసులు నమోదు చేసి,139 వాహనాలను స్వాధీనం చేసుకుని,161 మంది నిందితులపై చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.

అక్రమ ఇసుక రవాణా కారణంగా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా, రోడ్డు భద్రత, పర్యావరణ సమతుల్యత, ప్రజా శాంతి భద్రతలపై ప్రతికూల ప్రభావం పడుతున్న నేపథ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కఠినంగా వ్యవహరిస్తోందన్నారు.

డివిజన్ వారీగా చర్యలుటౌన్ డివిజన్ పరిధిలో 15 కేసులు,12 వాహనాల స్వాధీనం,15 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు. రూరల్ డివిజన్ పరిధిలో అత్యధికంగా73 కేసులు,79 వాహనాల స్వాధీనం,98 మంది నిందితులపై కేసులు నమోదయ్యాయి. హుజురాబాద్ డివిజన్ పరిధిలో 32 కేసులు,48 వాహనాల స్వాధీనం,48 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు. పోలీస్ స్టేషన్‌ల వారీగా ముఖ్య గణాంకాలు:మార్చి నెలలోకరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా 28 ఎఫ్ఐఆర్‌లు,36 వాహనాల స్వాధీనం,40 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేసులు,24 వాహనాల స్వాధీనం,24 మంది నిందితులు నమోదు అయ్యారు.

ఎల్ఎండీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో 15 కేసులు నమోదయ్యాయి. మానకొండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 10 కేసులు,10 వాహనాలు,15 మంది నిందితులు గుర్తించబడ్డారు.

కరీంనగర్-×× టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 9 కేసులు,6 వాహనాలు,9 మంది నిందితులపై చర్యలు తీసుకున్నారు. ఈ ఏడాది మార్చి వరకు సమగ్ర గణాంకాలు:2026 సంవత్సరంలో మార్చి నెల వరకు కమిషనరేట్ పరిధిలో మొత్తం 245 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయగా, 357 వాహనాలను స్వాధీనం చేసుకుని, 422 మంది నిందితులపై కేసులు నమోదు చేసినట్లు సీపీ తెలిపారు.

## నరసరావుపేట ఫ్లైఓవర్ పై ప్రమాదం

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఏప్రిల్ 08 :**



నరసరావుపేటలోని నాగూర్ వలి ఫ్లైఓవర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ట్రాఫిక్ సీఐకి వచ్చిన సమాచారం మేరకు.. బైక్‌పై వెళ్తున్న యువకుడు అతివేగంతో వెళ్లి ముందు వెళ్తున్న కారును వెనుక నుంచి బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బైక్ పైనుంచి ఎగిరి ఎదురుగా వస్తున్న ఆటో కింద పడిపోవడంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే విధుల్లో ఉన్న ట్రాఫిక్ సిబ్బంది వెంటనే స్పందించి అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలోనే మృతి చెందాడు. యువకుడి బైక్ అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మావిగన్ పై ఐవిఆర్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేయగల దమ్ము,ధైర్యం చంద్రబాబుకు ఉందా....?. వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రచార సంయుక్త కార్యదర్శి చాపాడు నారాయణరెడ్డి

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**

వైయస్సార్ సిపి శ్రేణుల భార్యలపై రోత రాతలు రాస్తే... భూతుల కిట్టు కు భూతు పురాణమే తప్పదు. పూటకోక మాట మార్చే చంద్రబాబు, టిడిపి శ్రేణులపై వారంతపు పలుకులు రాసే దమ్ముందా భూతుల కిట్టు...?భారతదేశంలో అతి పెద్ద పార్టీ కాంగ్రెస్ ను ఎదిరించిన మగ ధీరుడు వై.ఎస్ జగన్...గుర్తుంచుకో..!. చంద్రబాబు...ఏబీఎన్ రాధాకృష్ణలపై వైయస్సార్ సిపి రాష్ట్ర ప్రచార సంయుక్తకార్యదర్శి చాపాటి లక్ష్మీ నారాయణరెడ్డి ఆగ్రహం పోరుమామిళ్ల :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిని అతి తక్కువ ఖర్చుతో,వేగవంతంగా అభివృద్ధి చేసేందుకు వై.ఎస్ జగన్ వదిలిన రామబాణం...తారక మంత్రం 'మావిగన్'అని అలాంటి గొప్ప ప్లాన్ పై కనీసం రాష్ట్ర ప్రజల, మేధావుల అభిప్రాయాలను తెలుసుకోకుండా వైయస్సార్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పై ట్రోల్స్ చేయడం, నీచ విమర్శలు,రోత రాతలు రాయడం సిగ్గు,చరం లేనివారికే ఉంటాయి...టిడిపి అభ్యర్థు ల ఎంపికకు,ప్రజాభిప్రాయ సేకరణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ (ఐవిఆర్)ను ఉపయోగిస్తారని, అదే తరహాలో దమ్ము, ధైర్యం ఉంటే మావిగన్ పై ఐవిఆర్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రచార సంయుక్త కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి బహిరంగసవాల్ విసిరారు, పోరుమామిళ్ల పట్టణంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... వై.ఎస్ జగన్ మీభార్యలుకారని చెబితే గుడ్డిగా నమ్మి కట్టుకున్న ఇల్లాలిని వదిలి, చెల్లిగా భావించి, మళ్లీ పెండ్లి సంబంధాలను చూడడానికి వెనుకాడని వెన్నుముక లేని బ్యాచ్ వైయస్సార్ సిపి లో తయారైందని బూతులు కిట్టు (ఏబీఎన్ రాధాకృష్ణ) మాటలు మహిళల ఆత్మగౌరాన్ని దెబ్బతీశాయని,



ఇలాంటి నీచ, నికృష్ట భాష వాడిన బూతుల కిట్టుకి వైయస్సార్ సిపి శ్రేణులు, మహిళలు గుణపాఠం చెబుతారని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. చంద్రబాబు,ఎల్లో మీడియా ప్రత్యేక హోదా ఇవ్వలేదని నాడు ప్రధాని నరేంద్ర మోడీని నీచ భాషలతో తిట్టి, 2024 ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకున్నారని... మరి బిజెపి రాష్ట్రానికి ఏమిచ్చిందని ఆయన సూటిగా ప్రశ్నించారు. టిడిపి శ్రేణులు, ఎల్లో మీడియా నాడు చంద్రబాబు చెబితేనే నరేంద్ర మోడీని నీచంగా తిట్టార ని...నేడు మళ్లీ చంద్రబాబు చెబితేనే ఆహా, ఓహో, అద్భుతం, మహాద్భుతం అంటూ చిడతలు వాయిస్తున్నా రన్నారు. మరి దీనిపై వారంతపు పలుకుల్లో బూతుల కిట్టు టిడిపి శ్రేణుల్ని, చంద్రబాబును విమర్శించే దమ్ము, ధైర్యం ఉందా? మీలో ఏ ఒక్కడికైన ఉందా ?అని ఆయన మండిపడ్డారు..లేకుంటే వైయస్సార్సీపి శ్రేణులకు,వై.ఎస్ జగన్ కు ముఖ్యంగా మహిళలకు బూతుల కిట్టు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర ప్రజల దృష్టిలో చరిత్రహీనుడివి కాకతప్పదనిఆయనహెచ్చరించారు. బూతుల కిట్టు జగన్ ను తక్కువగా అంచనా వేస్తున్నావు,భారతదేశంలోని అతి పెద్ద పార్టీ అయిన కాంగ్రెస్ ను, కాంగ్రెస్ చీఫ్ సోనియా గాంధీని ఎదిరించి,16నెలలు జైలు జీవితం అనుభవించి మళ్లీ తిరిగి లేచిన కెరటంలా ముఖ్యమంత్రి అయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దీనిని గుర్తించి ఏబీఎన్ రాధాకృష్ణ మసలుకోవాలని ఆయన హితవు పలికారు. జగన్ అధికారంలో ఉన్నా...లేకున్నా జనం ప్రభంజనంలా జగన్ వెంటే నడుస్తున్నా రని...జగన్ ఓడినా,ఒంటరిగా పోటీ చేసి 40 శాతం ఓట్లను సాధించారని,అలాంటి జగన్ అధికారంలో లేకున్నా బాహుబలి,కడప పులిబిడ్డ, ఎవరికి తలవంచదని, నీ రోత మాటలకు భయపడ తారా?అని సుతిమెత్తగా మందలించారు. చంద్రబాబు,ఏబీఎన్ రాధాకృష్ణ లు జగన్ పై విషయం చిమ్మి, గ్లోబెల్స్ ప్రచారం చేసి జగన్ ను ఓడించాలను కోవడం పగటి కలలేనని ఫినోలెక్స్ పక్షిలా తిరిగి లేచి జగన్ ముఖ్యమంత్రి కావడం తూర్పున సూర్యుడు ఉదయించడం ఎంత వాస్తవమో అంతే వాస్తవమని చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి తేల్చి చెప్పారు.

# మావిగన్‌నే భవిష్యత్‌కు మార్గం

**కడప ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి**

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**

రాష్ట్ర రాజధానిగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు ప్రతిపాదించిన మావిగన్‌నే భవిష్యత్‌కు మార్గమని కడప ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఏపీ పునర్విభజన చట్టంలో చేసిన చిన్న మార్పులను పెద్ద విషయంగా చూపిస్తూ కూటమి నేతలు సంబరాలు చేసుకోవడం ఆశ్చర్యకరమని ఎంపీ విమర్శించారు. 2013 పునర్విభజన చట్టంలోని సెక్షన్ 5(2) ప్రకారం 10 ఏళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉండి, అనంతరం ప్రత్యేక రాజధాని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారని గుర్తు చేశారు. తాజాగా చట్టంలో "స్టేట్ క్యాపిటల్ ఏ అమరావతి" అని చేర్చిన మార్పుపైనే చంద్రబాబు, లోకేష్ సంబరాలు చేసుకోవడం అర్థరహితమని అన్నారు. అదే చట్టంలో ఉన్న కీలక అంశాలపై మాత్రం కూటమి నేతలు మౌనం పాటిస్తున్నారని ఆయన విమర్శించారు. కడపలో ఉక్కు కర్మాగారం, ఉత్తరాంధ్ర--రాయలసీమ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ప్రత్యేక ప్రతిపత్తి వంటి హామీల గురించి ఎప్పుడైనా ప్రశ్నించారా అని నిలదీశారు. అమరావతిని రాజధానిగా ప్రకటించడం వల్ల ప్రజలకు పెద్దగా లాభం ఏమీ కలగలేదని, నాలుగు గ్రామాల పరిధిలో లక్ష ఎకరాల భూసేకరణకు ప్రయత్నించడం సమంజసం



కాదన్నారు. ఇప్పటికే 50 వేల ఎకరాలు సేకరించగా, లక్ష ఎకరాల అభివృద్ధికి సుమారు రూ.2 లక్షల కోట్లు అవసరమవుతాయని, ఇది సాధ్యమయ్యే అంశమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల ప్రజలపై భారీ అప్పులు మోపి ఒకే ప్రాంత అభివృద్ధి చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో వైయస్ఆర్‌సీపీ ప్రతిపాదిస్తున్న "మావిగన్" మోడల్‌నే రాష్ట్ర భవిష్యత్తుకు అనుకూలమని అవినాష్ రెడ్డి వివరించారు. మచిలీపట్నం పోర్టు, గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం, విజయవాడ--గుంటూరు మధ్య పెరుగుతున్న అభివృద్ధి, జాతీయ రహదారులతో అనుసంధానం---కలిపి ఒక క్లస్టర్‌గా అభివృద్ధి చేస్తే రాష్ట్రానికి పెద్ద ప్రయోజనం ఉంటుందని తెలిపారు. దీనికి "మావిగన్" అనే పేరే కాకుండా ఏ పేరైనా పెట్టుకోవచ్చని, కానీ ఈ మోడల్‌తో తక్కువ ఖర్చులో సమర్థవంతమైన రాజధాని నిర్మాణం సాధ్యమని చెప్పారు. లక్షల కోట్ల అవసరం లేకుండా కేవలం రూ.20 వేల కోట్లతోనే, అంటే సుమారు 10 శాతం నిధులతో అద్భుతమైన రాజధాని నిర్మించవచ్చని, అలాగే భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందని ఎంపీ అవినాష్ రెడ్డి స్పష్టం చేశారు.

## సాగర్ కుడి కాలువ లోకి దూకి తల్లి, కూతురు మృతి

**మాచర్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 08 :**



మాచర్ల మండలం తాళ్లపల్లి గ్రామ సమీపంలోని కుడి కాలువలోకి గుర్తు తెలియని మహిళ పాపను నడుముకు కట్టుకొని ఉదయం సుమారు 11 గంటల ప్రాంతంలో కాలువలోకి దూకిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో స్థానికులు పలువురు వారిని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే వారు మృతి చెందారు. విజయపురిసౌత్ ఎస్సై అశోక్, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. స్థానికులు అలాగే ఎవరికైనా వీరి వివరాలు తెలిస్తే విజయపురిసౌత్ పోలీసులకు సమాచారం అందించగలరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9440900884.

## నిరసన కార్యక్రమంపై వైసీపీ నేతల అరెస్ట్

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



కడప పట్టణంలో బుధవారం ఉదయం 10:30 గంటలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు, దేశ చరిత్రలో ఎప్పుడూ ఎక్కడా లేని విధంగా ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ గారు ఏబీఎన్ లో "కొత్త పలుకు" పేరుతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని, పార్టీని, ముఖ్యంగా పార్టీ నాయకుల భార్యలను నీచంగా, నికృష్టమైన భాషలో దూషించిన ఘటనకు నిరసనగా కడప నగరంలోని ఆంధ్రజ్యోతి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. అయితే, ఈ నిరసన కార్యక్రమం సందర్భంగా అనవసర అరెస్టులు జరిగాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన నాయకులలో రెడ్యం వెంకట సుబ్బారెడ్డి గారు కిరణ్ గారు (9వ డివిజన్ మాజీ కార్పొరేటర్) వినోద్ కుమార్ గారు (మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు) ఇతర నేతలు తదితరులు ఉన్నారు. ఈ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆధ్వర్యంలో నరసరావుపేటలో నిరసన ర్యాలీ, మానవహారం



**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఏప్రిల్ 08:**

పల్నాడు జిల్లా,నరసరావుపేట లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యం లో నిరసన ర్యాలీ, మానవహారం కార్యక్రమం బుధవారం జరిగింది. ఏబీఎన్ రాధాకృష్ణ వాఖ్యలపై నిరసనగా వైసీపీ ఆఫీస్ నుండి మల్లమ్మ సెంటర్, గడియార స్తంభం, పాత పల్నాడు బస్ స్టాండ్ వరకు నిరసన ర్యాలీ సాగింది. పల్నాడు రోడ్ లోని పాత ఆంధ్రజ్యోతి ఆఫీస్ ముందు వైసీపీ శ్రేణులు మానవహారం నిర్వహించారు. మహిళల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బూతు తిట్టు వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పాలని గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ పై నాన్ బెయిలబుల్ కేసుకట్టాలని వైసీపీ శ్రేణులు డిమాండ్ చేశారు. ఏబీఎన్ రాధాకృష్ణ చరిత్ర రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలియంది కాదని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు.

## అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే నేటి దేశ ప్రగతికి మూలం...




**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**

భారత దేశం లోని ఘననీయమైన ప్రగతికి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమని ఏ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓబయ్య అన్నారు. బుధవారం కడపలోని విజయ నర్సింగ్ కాలేజీ లో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ దేశాలాల యూనివర్సిటీ లల్లో ఉన్నత స్థాయి చదువులు చదువుకొని, ప్రపంచ స్థితిగతుల పైన అధ్యయనం చేసాడు బి ఆర్ అంబేద్కర్ అన్నారు. ప్రపంచ స్థాయిలో మేధావుల్లో ఉన్నత స్థాయిలో ఉన్నాడన్నారు. భారత దేశ ఆర్థిక, సాజికరాజకీయ లను అంబేద్కర్ అర్థం చేసుకొని భారత దేశానికి కావాల్సిన రాజ్యాంగాన్ని ఆయన రచించ్ష?దన్నారు. భారత దేశంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు పొందెల, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో అందరు స్వాతంత్రాంగా ఉండేలా హక్కులు ఉండేలా రాజ్యాంగాన్ని రచించ్ష?దన్నారు. అటు వంటి మహనీయున్ని స్మరించికుంటూ భవిష్యత్ తరాలకోసం ఆయన ఆశయ సాధన కోసం ముందుండి పోరాటం చేయాలని పిలునిచ్చారు. ఈ నెల 14 వ తేదీన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరు ఆయన జయంతిని జరుపుకోవాలని, ఆయన దేశానికి సేవ గురించి, ఆయన ఆశయాల గురించి స్మరించుకోవాలని ఏఎస్ వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఓబయ్య తెలిపారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ఈతకు వెళ్లి బాలుడు మృతి.

**ఉదయం న్యూస్ సి.బెళగల్ ఏప్రిల్ 8.**



మండల కేంద్రం లో 13 సంవత్సరాల బాలుడు ఈతకు వెళ్లి మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే సి.బెళగల్ గ్రామంలోని తెలుగు వీధికి చెందిన తెలుగు మద్దిలేటి, రంగమ్మల మొదటి కుమారుడు తెలుగు మధు (13)సం; బాలుడు గొల్లలదొడ్డి రోడ్డు సమీపంలో గల రామేశ్వర్ రెడ్డి కి సంబంధించిన వ్యవసాయ బావి లో ఈతకు వెళ్లి అకస్మాత్తుగా మృతి చెందాడు. మృతుడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. కుమారుడు మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి

# మూగ జీవాలు మృత్యువాతను పట్టించుకోని పశుసంవర్ధక శాఖ అధికారులు

**ఉదయం న్యూస్ పాడేరు**



అల్లూరి జిల్లా 8 ఏప్రిల్ : మూగజీవాలు (పశువులు, మేకలు) మృత్యువాత పడుతున్న కనీసం పశుసంవర్ధక శాఖ జిల్లా స్థాయి నుండి మండల స్థాయి అధికారుల వరకు ఎవరు పట్టించుకోవడంలేదని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ: నిన్న మంగళవారం పెదబయలు మండలం బొంగరం పంచాయతీ మొట్టలగుమ్మి గ్రామంలో బుటారు లక్ష్మయ్య,తాలే చిన్నయ్య, బుజ్జిబాబు,తాలే లక్ష్మీపతిల పశువులు మేత కోసం సమీప అడవిలో మేతకు వెళ్లి 8 పశువులు నురగలు కక్కుకుంటూ చనిపోయింది. పశువులు ఎలా చనిపోయింది ఎందుకోసం చనిపోయింది కనీసం తెలుసుకోలేని ఓపిక,తీరిక, పశుసంవర్ధక శాఖ జిల్లా స్థాయి నుండి మండల స్థాయి అధికారుల వరకు లేదని, వారన్నారు. అదేవిధంగా గత కొద్ది రోజుల క్రితం పెదబయలు మండలం ఇంజరీ పంచాయితీ కొండ్రం గ్రామంలో గేమేలి ప్రసాద్, సంజీవరావు,అర్జున్, బాలన్నలకు చెందిన ఎనిమిది పశువులు పిడుగుపాటుకు మృతి చెందిన విషయం తెలిసిందే ఈ విషయంలో కూడా పశువులు ఎలా చనిపోయిందని అడిగి తెలుసుకున్న పాపాన పోలేదని, ఆదివాసి రైతులకు గ్రామాల్లో వెళ్లి కనీసం అవగాహన కల్పించడంలో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు లేకపోవడం చాలా దుర్మార్గమని వరు అన్నారు. దుక్కుటేద్దులనే నమ్ముకుని పశువులనే ఆధారపడి బతుకుతున్న ఆదివాసులకు దుక్కటేద్దులు మరణించడంతో ఆదివాసులు రైతులు లబోదిబోమంటున్నారని, అల్లూరి జిల్లా ఆదివాసి గ్రామాలలో ఆదివాసులకు అవగాహన కల్పించాలని,మూగ జీవాలు మృతి చెందిన వారి కుటుంబాలకు దుక్కుటెద్దులు మరియు నష్ట పరిహారం ఇవ్వాలని, వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# ఎల్లినో ప్రభావం పై రైతులకు అవగాహన

**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్)**



పత్తికొండ మండలంలో వ్యవసాయ సహాయ సంచాలకులు పత్తికొండ ఏ మోహన విజయ్ కుమార్ అధ్యక్షతన వ్యవసాయ అధికారులకు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది 2026 27 ఖరీఫ్ కాలానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసి రైతులకి సలహాలు సూచనలు మరియు ఈ సంవత్సరం వర్షాలు చాలా తక్కువగా ఉన్నందున ఎల్లినో ప్రభావం పై రైతులకు అవగాహన కల్పించాలి అలాగే అలాగే ఎర్లీ మాంసం లో పడే వర్షాలకి విత్తన సోయింగ్ జరగకుండా పంటలు విత్తే కాలానికి రైతులకి అవగాహన కల్పించాలి అలాగే ప్రభుత్వం నుంచి పథకాలపై పథకాలపై మరియు పంటల సాగు పైన ఎరువుల వాడకం మొదలగు వాటిపై రైతులకి గ్రామ సభలు నిర్వహించి గ్రామాలలో అవగాహన కల్పించాలని అధికారులకు తెలియజేశారు అలాగే ప్రకృతి సేద్యానికి రైతుల కి అవగాహన కల్పించాలి అర్ధ చంద్రాకారం నమూనా పీఎండిఎస్ సీడ్ టు సీడ్ ప్రోగ్రాం మొదలగు ప్రకృతి సేద్యం కి రైతులకి అవగాహన కల్పిస్తూ వాటిపై ముఖ్య ఉద్దేశాలను తెలియజేసి రైతుకు గిట్టుబాటు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పత్తికొండ డివిజన్ లోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రకృతి సేద్యం సిబ్బంది పాల్గొనడం జరిగింది

# పట్టా భూమి గిరిజనేతరుడు కబ్జా చేశాడని మీడియా ముందు గిరిజన మహిళా.

## న్యాయం చేయకపోతే కలెక్టర్ కార్యాలయం వద్ద ఆత్మహత్య చేసుకుంటామన్న బాధితులు.

**ఉదయం న్యూస్ పాడేరు (అల్లూరి జిల్లా) న్యూస్ :-**



అల్లూరి జిల్లా పాడేరు పరిధిలో గిరిజన మహిళ జెజె కాసులమ్మ అనే మహిళ పీలా కృష్ణ అనే గిరిజనేతరుడు తన భూమి కబ్జా చేసాడని మీడియా ముందుకు వచ్చింది. చింతల వీధి పంచాయతీ, కొత్త కుమ్మరి పుట్టు గ్రామానికి చెందిన ఆమె మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ కార్యాలయం అతి సమీపంలో ఉన్న 29 సెంట్ల భూమిని పీలా కృష్ణ అనే గిరిజనేతర వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకున్నాడని పేర్కొన్నారు. ఈ భూమి కోడా సత్తిబాబు పేరుపై ఉన్నదని , తన తండ్రి నుంచి వారసత్వంగా తనకు వచ్చిందని ఆమె తెలిపారు. జీవనోపాధి కోసం ఈ ప్రాంతానికి వచ్చిన పీలా కృష్ణ అనే గిరిజనేతరుడు మొదట చిన్న పాక వేసుకొని, ఉన్నన్నాళ్ళు ఉండి వెళ్ళిపోతానని నమ్మించి తరువాత ఆ స్థలంలో బహుళ అంతస్తుల భవనం నిర్మించుకొని ఇప్పుడు భూమి తనదేనని నేను కొనుక్కున్ననాని చెప్పుకుంటూ ఒక మహిళా అని కూడా చూడకుండా నాపై దౌర్జన్యం చేస్తున్నాడని ఆరోపించారు. గతంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు ఫిర్యాదు చేయగా, భూమి తనకే చెందుతుందని కలెక్టర్ స్పష్టంచేశారు. అయినప్పటికీ, సంబంధిత అధికారులు ఇప్పటివరకు పట్టించుకోలేదని వారిపై చర్యలు తీసుకోలేదని నా భూమి నాకు అప్పగించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక తన స్థలంలో అప్పులు చేసి నిర్మించుకున్న రేకుల షెడ్డు వేసుకుంటే కూల్చివేసాడని, అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడం బాధాకరమని తెలిపారు. తాము భూమిని అమ్మినట్లు అయితే ఆధారాలు చూపించాలని సవాల్ విసిరిన ఆమె, అధికారులు కొందరి ప్రలోబాలకు లోనై గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.

కన్నీటిపర్యంతమైన కాసులమ్మ, ఇప్పటికైనా న్యాయం చేయకపోతే కుటుంబంతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆత్మహత్యకు పాల్పడతామని హెచ్చరించారు. గిరిజన ప్రాంతంలో గిరిజన మహిళ భూమి కబ్జా వివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# ఏబీఎన్ కార్యాలయం ఎదుట నిరసన.

**ఉదయం న్యూస్ కోడుమూరు ఏప్రిల్ 8.**



రాధాకృష్ణ రోత రాతలపై కోడుమూరు వైయస్ఆర్‌సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవిమ్మ ధ్వజమెత్తారు. కోడుమూరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున వచ్చిన వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కర్నూలు పట్టణంలోని రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఏబీఎన్ ఛానల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆందోళనలో కోడుమూరు నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవిమ్మ ముఖ్య అతిథులుగాపాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిమూలపు సతీష్, శ్రీదేవి మ్మ మాట్లాడుతూ... "ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ 'ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే' పేరుతో మహిళలను, ముఖ్యంగా వైయస్ఆర్‌సీపీ నాయకుల కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడటం అత్యంత దుర్మార్గం. ఇది జర్నలిజం కాదు, అసలు విలువలు లేని ప్రవర్తన. మహిళల గౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని రాష్ట్ర మహిళలందరికీ క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు. 'ప్రజాస్వామ్యంలో మీడియాకు గొప్ప బాధ్యత ఉంది. కానీ కొంతమంది మీడియా సంస్థలు రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయి. ఇది ఆపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన రాధాకృష్ణపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం అయితే వైయస్ఆర్‌సీపీ తరఫున రాష్ట్రవ్యాప్తంగా మరింత భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతాం. మహిళల గౌరవం కోసం చివరి వరకు పోరాడతాం" అని హెచ్చరించారు.

# అమరావతికి అభినందనలు అక్షర క్రమంలో కూర్చున్న విద్యార్థులు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతిగా రాష్ట్రపతి యొక్క ఆమోదం ఆరవ తేదీ సోమవారం ఆమోదించిన సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల లోని కే పి జి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో విద్యార్థులతో మన రాజధాని అమరావతి పేరుతో అక్షర క్రమంలో కూర్చుని అమరావతిగా ఏర్పడి అమరావతికి జై, తెలుగు తల్లికి జై, భారత్ మాతాకీ జై, జయహో అమరావతి అంటూ నినాదాలతో విద్యార్థులు అమరావతికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము కు , ప్రధానమంత్రి గౌరవనీయులు నరేంద్ర మోడీ కి , హోం శాఖ మాత్యులు అమిత్ షా కు,, స్పీకర్ కు పార్లమెంట్ సభ్యులకు, రాజ్యసభ సభ్యుల కు , ఆంధ్రప్రదేశ్ ప్రియ తమ ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు కు,డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలుపుతూ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రఫీ , రాజ్యలక్ష్మి, కళ్యాణి, అశ్విని, శివప్రసాద్ నాగేంద్ర మునావర్ నరేంద్ర వెంకటసుబ్బయ్య మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా చట్టపరమైన భరోసా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఒకటవ తేదీ బుధవారం ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లుకు లోక్ సభ రెండవ తేదీ గురువారం రాజ్యసభ ఆమోదించడం జరిగింది. తదనంతరం ఆరవ తేదీ సోమవారం రాజధాని అమరావతికి రాష్ట్రపతి ఆమోదం పొందడం జరిగింది రాష్ట్రపతి సంతకం తర్వాత గెజిట్ విడుదల చేసిన కేంద్ర న్యాయశాఖ కార్యదర్శి విద్యార్థులకు

ఈ విషయం తెలుపుతూ అమరావతి యొక్క విశిష్టతను తెలుపుతూ

అమరావతి శాతవాహనుల కాలంలో గౌతమీపుత్ర శాతకర్ణి ధాన్యకటకంగా ప్రసిద్ధి చెంది అంతర్జాతీయంగా బౌద్ధ క్షేమంగా శిల్పకళా వైభవానికి మన తెలుగువారి సంస్కృతికి మహోన్నతంగా అమరావతి ఆలయం శివుని యొక్క యొక్క ఆలయంగా ఆధ్యాత్మికంగా ప్రసిద్ధి చెందిన వైభవాన్ని గుర్తుచేయడం జరిగింది.

# జిల్లా ఎస్.పీ నేతృత్వంలో అర్ధరాత్రి కడప నగరంలోని ఆలంఖాన్ పల్లి , అల్మాస్ పేట, మాసాపేట లలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ నేతృత్వంలో పోలీస్ బలగాలతో మంగళవారం రాత్రి నుండి అర్ధరాత్రి వరకూ కడప నగరంలోని పలు ప్రాంతాలలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించి పలువురు అనుమానితుల, పాత నేరస్థుల ఇళ్లలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ముందుగా ఆలంఖాన్ పల్లి లో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లో జిల్లా ఎస్.పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పీ.ఎస్ గారు అనుమానితులు, పాత నేరస్థుల ఇళ్లలో స్వయంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్మాస్ పేట సర్కిల్ వద్ద నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి జిల్లా ఎస్.పీ గారు గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. రౌడీ యిజానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లా బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రిపూట రోడ్లపై అనవసరంగా తిరుగుతూ న్యూసెన్స్ చేసే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో రౌడీయిజానికి తావులేదని ఎస్.పీ తెలిపారు. గంజాయి బ్యాచ్ పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల బద్వేలు, కమలాపురం లలో గంజాయి బ్యాచ్ లపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్.పీ వివరించారు. నగరంలో నిర్వహించిన కార్డన్ అండ్ సర్చ్, అర్ధరాత్రి వాహన తనిఖీల్లో 30 ద్విచక్ర వాహనాలను, ఓ కత్తిని స్వాధీనం చేసుకున్నారు. ఆపరేషన్ లో ప్రొద్దుటూరు ఏ.ఎస్.పీ విబుకృష్ణ ఐ.పీ.ఎస్ గారు, స్పెషల్ బ్రాంచ్ డీ.ఎస్.పీ శ్రీ ఎన్ .సుధాకర్ గారు, మైదుకూరు డీ.ఎస్.పీ రాజేంద్రప్రసాద్ గారు, కడప నగరంలోని సి.ఐ లు, జిల్లాలోని సి.ఐ లు, ఎస్.ఐ లు , స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్ట్ బంగారు నగలు స్వాధీనం

**కడప బ్యూరో (చాపాడు) ఉదయం ప్రతినిధి**




రద్దీగా ఉన్న బస్సుల్లో, ఆడవారి మెడలో బంగారం దొంగతనం చేస్తున్న ఆరుగురు అంతరాష్ట్ర దొంగల్ని మంగళవారం చాపాడు పోలీసులు అరెస్టు చేశారు..

వారి నుండి35 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపిన మైదుకూరు రూరల్ సిఐ శివశంకర్ యాదవ్ ,ఎస్సై చిన్న పెద్దయ్య లు తెలిపారు..ముద్దాయిలు చాపాడు ,మైదుకూరు ప్రాంతాల్లో దొంగతనం కు పాల్పడినట్లు వెల్లడించారు. నిందితులు తమిళనాడు రాష్ట్రాముకోవిల్పట్టి ప్రాంతానికి చెందిన వారిగా సీఐ శివశంకర్ యాదవ్ తెలిపారు.. ముద్దాయిలకు వైద్య పరీక్షలు నిర్వహించి మైదుకూరుకోర్టు హాజరు హాజరు పరచ గా జడ్జి గారు రిమాండ్ చెప్పడంతో నిందితులను రిమాండ్కు తరలింపు చేశారు. ఈ కార్యక్రమంలో చాపాడు మైదుకూరు రూరల్ పోలీస్ స్టేషన్లో సంబంధించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాల సమస్యను లోకేస్ దృష్టికి తీసుకెళ్లిన టీడీపీ నేత జీవీ సుబ్బారెడ్డి

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మున్సిపాలిటీకి చెందిన టిడిపి నేత జీవీ సుబ్బారెడ్డి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ను కలిశారు. చాలాకాలంగా పరిష్కృతం కానీ చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాల సమస్యను ఈ సందర్భంగా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జాతీయ రహదారి విస్తరణ పనుల్లో చెన్నంపల్లి ప్రాథమిక పాఠశాల పోయిందని, దానికి పరిహారంగా 24 లక్షల డబ్బులు వచ్చిందన్నారు. కొత్తగా స్కూల్ నిర్మాణం కోసం 50 సెంట్లు స్థల సేకరణ కూడా జరిగిందని, అయితే తర్వాత స్కూల్ నిర్మాణానికి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని జీవీ సుబ్బారెడ్డి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. కొత్త పాఠశాల నిర్మాణం కోసం కోటి రూపాయల నిధులు అవసరమని, అందుకోసం అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలంటూ ఆయన కోరారు.

# జిల్లాలో వ్యవసాయ,ఉద్యానవనపంటలు,కాఫీ ఉత్పత్తి, భూగర్భ నీటి సామర్థ్యం పెంపుపై సంబంధిత అధికారులతో సమీక్ష.

**ఉదయం న్యూస్ ఏ ఎస్ ఆర్ జిల్లా (పాడేరు)ఏప్రిల్ :**



7, జిల్లాలో వ్యవసాయ, ఉద్యానవన పంటల అభివృద్ధి, భూగర్భ జలాల వినియోగము,నీటి వనరుల సామర్థ్యం పెంపు , జిల్లా లో కాఫీ సాగుపై ఉత్పత్తి, విస్తరణ ఏర్పాటుపై సమగ్ర నివేదికలు రూపొందించాలని సంబంధిత జిల్లా అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ టి. నిశాంతి .

ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

జిల్లా లో జలధార పథకం ధర ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలపై చర్చించి, జిల్లా భూగర్భ శాఖ, జిల్లా నీటి యజమాన్య సంస్థ సమన్వయంతో 11 మండలాలకు సంబంధించి గ్రామస్థాయిలో పర్యటించి చెరువులు నీటి గుంటల స్థితిగతులపై సమగ్ర నివేదిక రూపొందించాలన్నారు.

వ్యవసాయ ఉత్పత్తి పెరగాలంటే చెరువులో నీటి కుంటలను ఏర్పాటు చేసినట్లయితే వ్యవసాయంలో అధిక ఉత్పత్తి తో పాటు, తక్కువ కాలంలో అధిక దిగుబడినిచ్చే పంటలు స్ట్రాబెరి, అవకోడ, లిచ్చిస్ వంటి పండ్ల తోటలతో పాటు అధిక దిగుబడి నిచ్చే ఉద్యానవన, పూల తోటల పంటలు ఏర్పాటు చేసుకునేందుకు రైతులకు ప్రోత్సహించి ప్రాణాలికలు తయారు చేయాలన్నారు.

నీటి యజమాన్య సంస్థ, భూగర్భ శాఖ సమన్వయంతో మండల స్థాయిలో ఉన్న అన్ని వాటర్ ట్యాంకులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి.

వాటి ప్రస్తుత స్థితిగతులపై పూర్తి నివేదిక ఇచ్చి, అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఉద్యానవన పంటల ప్రోత్సాహంతో తక్కువ పెట్టుబడితో, తక్కువ కాలంలో అధిక దిగుబడినిచ్చే ఉద్యాన పంటల వైపు రైతులను మళ్లించాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వ్యవసాయ ఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఇక్కడ ఉత్త 'చేతులు'అక్కడ గట్టి మాటలు!

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ అబద్ధాలపై నిలబడ్డ హామీలు, ఆ హామీలపై నడుస్తున్న రాజకీయాలు, దానివెనుక దాగున్న వాస్తవాలు-ఇవన్నీ కలిసినప్పుడు ప్రజాస్వామ్యం ఏ దిశగా సాగుతోందో అనేది ప్రశ్నార్థకంగా మారుతుంది. తెలంగాణ రాజకీయాల్లో ఇటీవల కనిపిస్తున్న పరిణామాలు కూడా ఇదే సందేహాన్ని కలిగిస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో చేసే వ్యాఖ్యలు, ఇచ్చిన హామీలు, వాటి అమలు మధ్య ఉన్న వ్యత్యాసం రాజకీయ నైతికతపై తీవ్రమైన చర్చకు దారితీస్తోంది. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజల ముందుంచిన "గ్యారంటీలు" పెద్దఎత్తున ఆకర్షణీయంగా వినిపించాయి. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, మహిళలకు, యువతకు, రైతులకు ఆశలు కల్పించాయి. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీల అమలు విషయంలో స్పష్టత లేకపోవడం, ఆలస్యం జరగడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతున్నాయి..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు. హామీలు ప్రకటించిన వేగంతో అమలు జరగకపోతే, అవి ప్రజలకు నమ్మకద్రోహంగా మారే ప్రమాదం ఉంది. ప్రజలు మాటలు కాదు, కార్యాచరణనే విశ్వసిస్తారు. మాటల్లో గొప్పదనం చూపించడంకంటే, నేలమీద ఫలితాలు చూపించడం ముఖ్యం..

ప్రజాస్వామ్యంలో హామీలు సాధ్యాసాధ్యాలను పరిగణలోకి తీసుకోకుండా ఇస్తే, అవి కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకే పరిమితమవుతాయి. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు రాజకీయ నాయకులపై నమ్మకం కోల్పోతారు. ఒకసారి నమ్మకం దెబ్బతింటే, అది తిరిగి పొందడం చాలా కష్టం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ఏ హామీ ఎప్పుడు అమలు చేస్తారు? దానికి అవసరమైన నిధులు ఎక్కడి నుంచి వస్తాయి? అమలులో ఎదురవుతున్న అడ్డంకులేమిటి? వంటి ప్రశ్నలకు పారదర్శకంగా సమాధానాలివ్వాలి. లేకపోతే, "హామీలు" అన్నవి కేవలం రాజకీయ నినాదాలుగానే మిగిలిపోతాయి. ఎన్నికల సమయంలో ప్రజల ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ " ఆరు గ్యారంటీలు" అనే నినాదంతో భారీ ఆశలను రేకెత్తించింది. ఈ హామీలు కేవలం ఎన్నికల మేనిఫెస్టోలోని మాటలు మాత్రమే కాదు, ప్రజల జీవితాలను మార్చే భరోసాలుగా ప్రచారం చేయబడ్డాయి. మహిళలకు నెలకు రూ.2500, నిరుద్యోగ భృతి, రెండు లక్షల ఉద్యోగాలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, రైతు కూలీలకు ఆర్థిక భరోసా, దళిత కుటుం బాలకు 12 లక్షల రూపాయలు కట్టాయిస్తామని చెప్పి,ఇలా ప్రతి వర్గాన్ని ఆకట్టుకునే విధంగా హామీలిచ్చారు. వీటి ఆధారంగానే ప్రజలు తమ ఓటును వినియోగించారు. కానీ, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు విషయంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించడం విచారకరం.

ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండున్నరేళ్ల గడిచినా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు దిశగా స్పష్టమైన చర్యలు కనిపించడం లేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలిస్తామని చెప్పినా, జాబ్ క్యాలెండర్ ఇంకా అమల్లోకి రాలేదు. యువతలో పెరుగుతున్న నిరాశనే దీనికి నిదర్శనం. మహిళలకు నగదు హామీ నేటికీ అమలు కాలేదు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన, అది కేవలం మాటలకే పరిమితమైంది. బీసీ సబ్‌ప్లాన్ పేరుతో భారీ నిధులు కేటాయిస్తామని చెప్పినా, ఆ నిధులు ఎక్కడికి వెళ్లాయో ప్రజలకు స్పష్టత లేదు. ఇది కేవలం పరిపాలనా లోపమా? లేక ప్రజలను మభ్యపెట్టే రాజకీయ వ్యూహమా? ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.. ముఖ్యమంత్రి స్వయంగా "రాష్ట్ర ఖజానాలో డబ్బులు లేవు" అని చెప్పిన సందర్భాలు అనేకం. అదే సమయంలో ఎన్నికల సమయంలో భారీ హామీలివ్వడం ఎంతవరకు బాధ్యతాయుతమైన చర్య? ప్రజల నమ్మకాన్ని పొందడానికి ఇచ్చిన ఈ హామీలు ఆర్థిక వాస్తవాలకు విరుద్ధంగా ఉన్నాయా అనే సందేహం కలుగుతోంది..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు.

# నెరవేర్చని హామీలపై రాజీనామా ఆలోచనలో ఎమ్మెల్యే ఆది

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి



జమ్మలమడుగులో 'మన ఊరు మన జెండా ' వేడుకల సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, గండికోట జలాశయం వల్ల నిరాశ్రయులైన వారికి వాగ్దానం చేసిన నష్టపరిహారం, ఉద్యోగాలు ఇవ్వకపోవడమే ప్రధాన ఆందోళన అని ఆదినారాయణ రెడ్డి అన్నారు.జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సి. ఆదినారాయణ రెడ్డి తన నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైనందుకు అసంతృప్తి వ్యక్తం చేశారు. తన శాసనసభ పదవికి రాజీనామా చేసే అవకాశం ఉందని కూడా ప్రకటించారు.సోమవారం కడప జిల్లా జమ్మలమడుగులో జరిగిన 'మన ఊరు మన జెండా ' వేడుకల సందర్భంగా కాషాయ జెండా ఎగురవేసిన అనంతరం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, వివిధ కారణాల వల్ల తన ఓటర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయానని పేర్కొన్నారు.గండికోట జలాశయం వల్ల నిరాశ్రయులైన వారికి వాగ్దానం చేసిన నష్టపరిహారం, ఉద్యోగాలు ఇవ్వకపోవడమే ప్రధాన ఆందోళన అని ఆయన తెలిపారు. "బాధితులు అనేకసార్లు విజ్ఞప్తి చేయడం , నేను వారి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాను ," అని ఆయన అన్నారు.అదేవిధంగా, రాజోలి ప్రాజెక్ట్ మరియు శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్ (ఎస్ఆర్బిసి) కారణంగా స్థానభ్రంశం చెందిన గ్రామస్థుల భవితవ్యంపై, అలాగే రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ (ఆర్ టి పిపి) వద్ద స్థానికులకు లభించే ఉద్యోగ అవకాశాలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తన నియోజకవర్గ ప్రజలకు న్యాయం అందించడంలో వ్యవస్థ నుంచి మద్దతు లేకపోవడంతో తాను నిస్సహాయంగా ఉన్నానని శ్రీ ఆదినారాయణ రెడ్డి అన్నారు.

# సెక్యూరిటీగార్డులకు వాచ్మెన్ కుటుంబాలకు మా కుటుంబ ఆస్తులు ఎలా వస్తాయి ?

బద్వేలు పట్టణానికి చెందిన కొంకుల రాంబాబుకు రాధాకృష్ణ కళ్యాణ మండపం సంరక్షణ కోసం ఎప్పుడో జిపిఏ ఇవ్వడం జరిగింది

రాధాకృష్ణ కళ్యాణ మండపం యజమాని సోదరి రామాయణపు కృష్ణకుమారి స్పష్టం

సీనియర్ న్యాయవాది పివిఎన్ ప్రసాద్ తో కలిసి కృష్ణకుమారి పత్రికా విలేకరుల సమావేశంలో స్పష్టం

విలేకరుల సమావేశంలో పాల్గొన్న కొంకుల రాంబాబు టిడిపి నాయకుడు హరిప్రసాద్

బద్వేలు ఉదయం ప్రతినిధి



సెక్యూరిటీ గార్డులుగా వాచ్మెన్ గా పనిచేసిన వారి కుటుంబ సభ్యులకు మా ఆస్తులు ఎలా వస్తాయని బద్వేల్ పట్టణం రాధాకృష్ణ కళ్యాణ్ మండపం యజమాని దివంగత రాధాకృష్ణ సోదరి రామాయణపు కృష్ణకుమారి సూటిగా ప్రశ్నించారు

బద్వేల్ లో ఆమె సీనియర్ న్యాయవాది ప్రీవియన్ ప్రసాద్ తో కలిసి పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు హరి ప్రసాద్ కొంకుల రాంబాబు పాల్గొన్నారు. వాచ్మెన్ సెక్యూరిటీ గార్డుల కుటుంబానికి ఎలా మా ఆస్తులు వస్తాయని కృష్ణ కుమారి సూటిగా ప్రశ్నించారు నా సోదరుడు ఎప్పుడో కొంకుల రాంబాబు కు రాధాకృష్ణ కళ్యాణ మండపం సంరక్షణ కోసం ఎప్పుడో జిపిఏ ఇవ్వడం జరిగిందన్నారు కళ్యాణ మండపంలో వివాహాది శుభకార్యాలు ఫంక్షన్ల కోసం రాంబాబు అనుమతితోనే జరిగేవని కృష్ణకుమారి పేర్కొన్నారు కానీ కళ్యాణ మండపం ఆస్తులతో ఎలాంటి సంబంధం లేని బొల్లు భాస్కర్ ఆస్తుల ఆస్తుల విషయంలో అనేక సమస్యలు వివాదాలు కల్పిస్తున్నారని కృష్ణకుమారి ఆరోపించారు బొల్లు భాస్కర్ అతనికి సంబంధించిన వారు మా పైనే దాడులు చేస్తూ నిందలు మాపై చేస్తున్నారని కృష్ణకుమారి ఆరోపించారు బొల్లు భాస్కర్ కుటుంబ సభ్యులు రాధా కృష్ణ వద్ద వాచ్మెన్ గా సెక్యూరిటీ గార్లుగా పని చేసినంత మాత్రాన ఆయన ఆస్తులు వారికి చెందుతాయా ? అని ఆమె సూటిగా ప్రశ్నించారు నకిలీ డాక్యుమెంట్లతో రాధాకృష్ణ కళ్యాణమండపం అందులో ఉన్న ఇళ్లను స్వాహా చేసేందుకు భాస్కర్ ప్రయత్నాలు చేస్తున్నాడని సీనియర్ న్యాయవాది ప్రసాద్ ఇదే సందర్భంగా ఆరోపించారు ఈ విషయం కోర్టులో కూడా రుజువైందని సీనియర్ న్యాయవాది ప్రసాద్ ఈ సందర్భంగా తెలిపారు కళ్యాణ మండపంలోని ఇళ్లను బాడుగకు ఇచ్చినట్లు తెలిపారు ఇళ్లల్లో బాడుగకు ఉన్నవారు కాళీ చేయడంతో ఆ ఇళ్లకు బీగాలు వేస్తున్న సమయంలో నాగార్జున అనే వ్యక్తిపై బొల్లు భాస్కర్ తమ్ముడు దిలీప్ కుమార్ కొడవలితో దాడి చేసి తమపైనే నిందలు వేయడం ఏమాత్రం సమంజసం కాదని వారు పేర్కొన్నారు బొల్లు భాస్కర్ కుటుంబానికి తమకు ఏమాత్రం సంబంధం లేదని వివాదం కోర్టులోఉన్నందున న్యాయం గెలుస్తుందని కృష్ణకుమారి తెలిపారు సమస్యను పక్కదారి పట్టించేందుకు వారే దాడులు చేస్తూ వారిపై దాడులు చేసినట్లు ప్రచారం చేసుకుంటున్నారు హరిప్రసాద్ రాధాకృష్ణ కు బంధువు కావడంతో తమకు చట్టపరంగా సహకరిస్తున్నారు దాంతో హరిప్రసాద్ పై కక్ష పెంచుకొని ఆయనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నట్లు కిష్ట కుమారి తెలిపారు కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువచ్చేందుకు బొల్లు భాస్కర్ బార్ అసోసియేషన్ లో ఎలిజిబుల్ కాక పోయినప్పటికీ న్యాయవాదులు ఎందుకు విధులు బహిష్కరించారు అన్న విషయం తనకు ఏమాత్రం అర్థం కావడం లేదని సీనియర్ న్యాయవాది ప్రసాద్ అన్నారు

# హరీష్ రావు గొల్లపల్లి బహిరంగ సభకు హైకోర్టు అనుమతి.

ఉదయం న్యూస్ వనపర్తి.




కేసీఆర్ నాయకత్వంలో 14 ఏండ్లు అహింసాయుతంగా పోరాడి తెలంగాణ సాధించుకున్నాం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వమే దుర్మార్గంగా వ్యవహరిస్తున్నది పోలీసులు చట్టబద్ధంగా నడుచుకోవాలిపాలకుల వత్తిళ్లకు లొంగి పనిచేయవద్దు రేపటి గొల్లపల్లి బహిరంగ సభ విజయవంతం చేయడానికి రైతాంగం, ప్రజలు సిద్దంగా ఉన్నారుగొల్లపల్లి బహిరంగ సభకు హైకోర్టు అనుమతుల నేపథ్యంలో ఒక ప్రకటనలో స్పందించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

# కోహెడ అంగన్వాడి 2 కేంద్రం లో ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం

ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ బందెల సుజాత

కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్



సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని అంగన్వాడి 2 కేంద్రంలో ఆరోగ్యలక్ష్మి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్ పర్సన్ గా సర్పంచ్ బందెల సుజాత-బాలకిషన్ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచ్ బందెల సుజాత మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీలు బాలింతలు ఎలాంటి పోషక ఆహార లోపాలు లేకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్నటువంటి ఆరోగ్యలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలని సమయానికి వచ్చి ఆరోగ్య లక్ష్మి పథకాన్ని గర్భణీలు బాలింతలు వినియోగించుకోవాలని కోరారు. తర్వాత పిల్లలకు అన్న ప్రసన్న నిర్వహించడం జరిగింది. తర్వాత అంగన్వాడి కేంద్రం నుండి ప్రైమరీ స్కూల్ కి వెళ్తున్నటువంటి ముగ్గురు విద్యార్థినులకు పోగ్రాస్ కార్డులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోహెడ గ్రామ సర్పంచ్ బందెల సుజాత, అంగన్వాడి కేంద్రం 2 టీచర్ జి. విజయ, ఆయా బందెల లక్ష్మి, ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యుడు సామాజిక కార్యకర్త డా.వేల్పుల శంకర్, టీచర్ దర్శనాల నారాయణ, సిఏ హేమలత, ఆశా వర్కర్ కొంకటి అశ్విని, విద్యార్థిని విద్యార్థులు గర్భిణీ స్త్రీలు బాలింత లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 5కోట్ల రాష్ట్ర ప్రజలకు, వ్యవసాయానికి సేవలందిస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలి.

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి




2026 ఏప్రిల్ 8వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు, కడప నగరం స్థానిక బీ.సీ.భవనం నందు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, ఉపాధ్యక్షులు కే.శ్రీనివాసులు అధ్యక్షతన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (యు.ఈ.సి..డబ్ల్యూ.యు.) 3వ రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఎస్పీడీసీఎల్ గౌరవ అధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు

కామ్రేడ్ కందారం మురళి మహాసభలను ప్రారంభించి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఐదు కోట్ల ప్రజలకు, లక్షలాది వ్యవసాయ భూములకు విద్యుత్తు సరఫరా సేవలందిస్తున్న కార్మికులను దశాబ్దాలు గడుస్తున్న పర్మినెంట్ చేయకపోవడం పాలకుల ప్రజా వ్యతిరేక చర్యలకు నిదర్శనం అన్నారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి, వైసిపిలు విద్యుత్తు రంగంలో ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, ప్రోత్సహిస్తున్నాయని ఆ కారణంగానే ప్రతి ఏడు రెండు మూడు తపాలు విద్యుత్ చార్జీలు పెంచి ప్రైవేటు వ్యక్తులకు సూపర్ లాభాలు తెచ్చి పెడుతున్నారని వారు విమర్శించారు. విద్యుత్తు డిపార్ట్మెంట్ లోని ఖాళీ పోస్టులు ఇప్పటికే పని చేస్తున్న కార్మికులతోనే వారి విద్యా అర్హతను బట్టి భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ సర్వీస్ కాలానికి 10 లక్షలు చెల్లించాలని కోరారు. తెలంగాణ తరహా ఒక కోటి ఇన్సూరెన్స్ ఏ.పీ.లోనూ అమలు చేయాలని అన్నారు. అన్లిమిటెడ్ హెల్త్ కార్డులు ప్రతి కార్మికునికి ఇవ్వాలని తెలిపారు. జన్కో, ట్రాన్స్కో, డిస్కం లలో పనిచేస్తున్న విద్యుత్తు కాంటాక్ట్ కార్మికులందరినీ సమస్థలో విలీనం చేసి పర్మనెంటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సబ్ స్టేషన్కు నైట్ వాచ్మెన్లను నియమించాలని, ఐఐటి పూర్తి అయిన వాచ్మెన్లను షిఫ్ట్ ఆపరేటర్లుగా తీసుకోవాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. పెయిడ్ హాలిడేస్ అమౌంట్ చెల్లించాలన్నారు. ఏరియర్స్, ఈఎస్ఐ, పి.ఎఫ్. బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన కార్మికునికి 20 లక్షల డిపార్ట్మెంట్ పరంగా నష్టపరిహారం ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వఉద్యోగం అవకాశం కల్పించాలని, వారికి క్వార్టర్స్ నిర్మించి కేటాయించాలన్నారు. విద్యుత్ సంస్కరణల బిల్లును రాష్ట్రంలో అమలు చేయకుండా ఆపాలని కోరారు.

# సేఫ్ మదర్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహణ

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్




ప్రజాపాలన ప్రగతి పథకాలలో భాగంగా సేఫ్ మదర్ డే కార్యక్రమం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి జీజీహెచ్ లో ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ. గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ ప్రతి కుటుంబం మరియు సమాజం యొక్క బాధ్యత అని పేర్కొన్నారు. తల్లి ఆరోగ్యం బాగుంటేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ. గర్భిణీలు గర్భధారణ సమయంలో నిర్దిష్టంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, సమతుల్య పోషకాహారం తీసుకోవాలని, వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. ప్రభుత్వము గర్భిణీ స్త్రీల మరియు శిశువుల ఆరోగ్య రక్షణ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పద్మజ మాట్లాడుతూ. గర్భిణీలకు సురక్షిత మాతృత్వం, ప్రసూతి ముందు మరియు తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వీరారెడ్డి,డి డబ్ల్యు ఓ. సరస్వతి,పిఓఎం హెచ్ న్ డాక్టర్ సన, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, తల్లులు మరియు ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నాడు మెచ్చిన రిజర్వాయర్ నేడు నచ్చకపోవడం విడ్డూరం.దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి.

ఉదయం న్యూస్ వనపర్తి.



పని లేక ప్రాజెక్టులపై రాజకీయాలులిబి

అఖిలపక్ష ముసుగులో దీ=ూ దొంగ దీక్షలుగొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణ కోసం సర్వేలు చేసి గొల్లపల్లి రిజర్వాయర్ను నిర్మించ తలపెట్టిన గత బిఆర్ఎస్ పార్టీ నేడు రిజర్వాయర్ను నిర్మించోద్దంటూ అమాయకమైన ప్రజలతో ధర్నాలు చేస్తూ తెరచాటు రాజకీయాలు చేస్తుందని గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారునాడు నచ్చినా, మెచ్చిన గొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకోవడం మీ నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనమని వారు విమర్శించారుబుధవారం ఏదుల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి గోపాల్పేట, రేవల్లి ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడారుశ్రీశైలం రిజర్వాయర్ లో ఉన్న నీటిని ఎత్తిపోసుకోవడానికి మనకు ఆన్లైన్ రిజర్వాయర్లు అవసరమని గొల్లపల్లి-చీర్కపల్లి గ్రామాల మధ్యన గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మిస్తే సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 21/10/2016 రోజున సర్వే నిర్వహించిన గత పాలకులు వారికి స్వలాభం చేకూరకపోవడంతో నేడు ప్రాజెక్టుకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారుదొంగే దొంగ దొంగ అన్నట్లుందనీ...ఓడిపోయిన మనిషి మారలేదనీ...ఈ దిగజారుడు రాజకీయాలు మానుకోకపోతే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందన్నారు మాజీ మంత్రి హయాంలో అన్ని పదవులు ఆయనే చేసేవాడనీ అదే క్రమంలో దాదాపుకోట్ల రూపాయల ఖర్చుతో అప్పట్లో ఈ గొల్లపల్లి రిజర్వాయర్ కు సంబంధించిన సర్వే పూర్తి చేయించాడని వారు తెలిపారు ఆరోజేమో ఎవరు చేయలేదు నేనే చేశాను అని వారికి వారే పొగుడుకున్న మాజీమంత్రి నేడు నేను కాదని నీటి మాలిన మాటలు మాట్లాడుతూ దిగజారుడు రాజకీయం చేస్తున్నాడన్నారు ఏదుల రిజర్వాయర్లో భూములు కోల్పోయిన వారికి నాలుగు ఐదు లక్షలు ఇప్పించి అన్ని దొంగ హామీలు ఇచ్చి వారిని మోసం చేశాడన్నారు ఆరోజున మాజీ మంత్రి చేస్తున్న పనులకు వెనకాల చప్పట్లు కొట్టిన కొంతమంది నేడు మళ్లీ అదే మాజీ మంత్రి అండతో దొంగ దీక్షలు చేయడం విడ్డూరమన్నారు.

# అత్యవసర హెచ్చరిక జారీ చేయబడింది...

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

ఏప్రిల్ 19 నుండి మే 31 వరకు,ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరూ బయటకు (ప్రత్యేకంగా బహిరంగ ప్రదేశాలకు) వెళ్లకూడదు. ఎందుకంటే ఉష్ణోగ్రత 45లీజ నుండి 55లీజ వరకు పెరగవచ్చని వాతావరణ శాఖ తెలిపింది. ఈ సమయంలో భూమి మీద నేరుగా 70% అతినీలలోహిత సూర్య కిరణాలు ప్రసరిస్తాయి. ఎవరికైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అకస్మాత్తుగా అస్వస్థత కలిగితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి. గాలి సరిగా వచ్చేలా గదుల తలుపులు తెరిచి ఉంచండి. మొబైల్ వినియోగాన్ని తగ్గించండి, అధిక వేడి కారణంగా మొబైల్ పేలే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా ఉండండి మరియు ఈ సమాచారాన్ని ఇతరులకు తెలియజేయండి. పెరుగు, మజ్జిగ, నిమ్మ పండు రసం వంటి చల్లని పానీయాలను ఎక్కువగా తీసుకోండి.చాలా ముఖ్యమైన సమాచారం:పౌర రక్షణ విభాగం ప్రజలు మరియు నివాసితులకు క్రింది సూచనలు చేస్తోంది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు 47లీజ నుండి 55లీజ వరకు పెరుగుతాయి. కొన్ని ప్రాంతాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగించే వేడి గాలులు ఉండే అవకాశం ఉంది. కాబట్టి ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించండి:కార్లలో ఉంచకూడని వస్తువులు:గ్యాస్ పదార్థాలులైటర్లుకార్బోనేటెడ్ పానీయాలు


సుగంధ ద్రవ్యాలు మరియు బ్యాటరీలుగాలి ప్రసరణ కోసం కారు కిటికీలు కొద్దిగా తెరిచి ఉంచండి

కారు ఇంధన ట్యాంక్‌ను పూర్తిగా నింపకండి

సాయంత్రం సమయంలో మాత్రమే కారులో ఇంధనం నింపండి

# తమిళనాడు ఎన్నికల్లో కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్‌గా రేవంత్

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తమిళనాడు ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ తరఫున సీఎం రేవంత్‌రెడ్డి స్టార్ క్యాంపెయినర్‌గా పాల్గొననున్నారు. కాంగ్రెస్ తరఫున ఆయన్ను స్టార్ క్యాంపెయినర్‌గా ఏఐసీసీ ప్రకటించింది.విడుదల చేసిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి లనూ చేర్చింది. కాగా..తమిళనాడులో తెలుగువారి సంఖ్య ఎక్కువగానే ఉన్న నేపథ్యంలో అక్కడ సీఎం రేవంత్‌రెడ్డి ప్రచారం ప్రాధాన్యం సంతరించుకుంది.ఇదిలా ఉంటే తమిళనాడులో డీఎంకేతో కలిసి కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తోంది. పొత్తులో భాగంగా మొత్తం 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆ పార్టీ పోటీ చేస్తుండగా..అందులో 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు సీనియర్ పరిశీలకుడిగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఏఐసీసీ నియమించింది.

ఉదయం న్యూస్


# ఎముకలు బలంగా, ఆరోగ్యంగా ఉండాలంటే...!










మన ఎముకలు మంచి చేవగా, దృఢంగా ఉంటేనే మన శరీరం కూడా బలంగా ఉంటుంది. ఎముకలు బలహీనమైతే పెళుసుగా మారిపోతే చిన్న చిన్న కుదుపులు, దెబ్బలకు కూడా చిటుక్కున విరిగిపోతుంటాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఎముకలు పలు రకాల అనారోగ్యాలకు గురవుతూ.. బలహీనపడుతుంటాయి. మన ఎముకలను ఆరోగ్యంగా, దృడంగా ఉంచుకోవడానికి.. పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుంది. ఆరోగ్యకరమైన ఎముకలకు తగినంత కాల్షియం, విటమిన్ డి తీసుకోవడం చాలా ముఖ్యం. మన ఎముకలను స్ట్రాంగ్‌గా ఉంచే.. హెల్తీ.. టేస్టీ.. డ్రింక్స్ గురించి ఈ స్టోరీలో చూద్దాం.

పాలు... పాలలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. వెన్న తొలగించిన పాలు తీసుకుంటే.. రోజూవారీ అవసరమైన 30 శాతం కాల్షియం శరీరానికి అందుతుంది. అంతేకాదు, పాలలో విటమిన్ డి అధికంగా ఉంటుంది. విటమిన్ కాల్షియంను సమర్థవంతంగా గ్రహిస్తుంది. మీరు ప్లాంట్ బేస్డ్ మిల్క్ కూడా తీసుకోవచ్చు. రోజూ ఒక గ్లాస్ పాలు తాగితే.. ఎముకలు దృఢంగా ఉంటాయి.

సోయా పాలు... పాలకు తగిన పోషకాల ప్రత్యామ్నాయం సోయాపాలు. ఎండిన సోయా బీన్స్‌ని నీళ్లల్లో నానబెట్టి ఈ పాలను తీయవచ్చు. లాక్టోజ్ పడనివాళ్లు కూడా దీన్ని ప్రయత్నించవచ్చు. సోయాపాలలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యాన్ని రక్షించడానికి సహాయపడతాయి. ఈ పాలను తాగితే రక్తనాళాలు బలపడతాయి. మెనోపాజ్ చిక్కులకు పరిష్కారం లభిస్తుంది. దీనిలో తక్కువ శాచురేటెడ్ ఫ్యాట్‌లూ, చక్కెరా ఉంటాయి.

గ్రీన్ స్మూతీ... మెగ్నీషియం, జింక్ సైతం ఎముక పటుత్వానికి తోడ్పడతాయి. సమతులా హారం తీసుకోవటం ద్వారా ఇవన్నీ లభిస్తాయి. విటమిన్ కె కూడా ముఖ్యమే. ఇది ఎముక ఏర్పడటంలో, గట్టి పడటంలో పాలు పంచుకునే ప్రొటీన్లను ప్రేరేపితం చేస్తుంది. ఎముకలు గుల్ల బారినవారిలో విటమిన్ కె ఎముక సాంద్రత పెరిగేలా చేస్తున్నట్టు, ఎముక విరిగిపోయే ముప్పు తగ్గిస్తున్నట్టు అధ్యయ నాలు పేర్కొంటున్నాయి. పాలకూర, తోటకూర వంటి ఆకు కూరల్లో ఈ పోషకాలు ఉంటాయి. ఆకుకూరలతో గ్రీన్ స్మూతీ చేసుకుని తాగొచ్చు.


బ్రకోలీ జ్యూస్.. బ్రకోలీలో కాల్షియంతో పాటు.. ఎముకల ఆరోగ్యానికి మేలు చేసే అనేక పోషకాలు నిండి ఉంటాయి. సి, కె- విటమిన్లూ పీచూ సమృద్ధిగా ఉన్న బ్రకోలీ రోగనిరోధక శక్తిని పెంచడమే కాదు, ఎముకల సంరక్షణకీ తోడ్పడు తుంది. దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా కాపాడుతుంది. బ్రకో లీ జ్యూస్ చేసుకుని తాగితే.. ఎముకలు స్ట్రాంగ్‌గా ఉంటా యి.

ఆరెంజ్ జ్యూస్.. ఆరెంజ్ జ్యూస్‌లో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడానికే కాదు.. ఎముకల ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. ఎముక పోగు పడటానికి పునాది వేసే ప్రొటీన్ పోచలు ఏర్పడటానికి విటమిన్ సి అత్యవసరం. దీని స్థాయులు ఎక్కువగా గలవారిలో ఎముక సాంద్రత అధికంగా ఉంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. రోజూ ఒకగ్లాస్ ఆరెంజ్ జ్యూస్ తాగితే.. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. బోన్ బ్రోత్‌లో కాల్షియం, మెగ్నీషియంతో పూటు.. మినరల్స్ మెండుగా ఉంటాయి. కొల్లాజెన్ అధికంగా ఉండే ఈ డ్రింక్ ఎముకలకు అవసరమైన బిల్డింగ్ బ్లాక్‌లను అందించడమే కాకుండా, ఎముకల నిర్మాణానికి బలమైన మద్దతును కూడా అందిస్తుంది.

# కిచెన్ సింక్ స్మెల్ వస్తుందా..








కిచెన్ సరిగ్గా క్లీన్ చేయకపోతే చాలా స్మెల్ వస్తుంటుంది. ఇలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే కిచెన్ స్మెల్ రాకుండా ఉంటుంది. అవేంటో తెలుసుకోండి. కిచెన్ సింక్ నుంచి స్మెల్ వస్తుంటే అక్కడ ఉండలేం ఇబ్బందిగా ఉంటుంది. ఇదిలానే ఉంటే కీటకాలు, వైరస్ వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే ఎక్కువగా క్లీన్ చేయాలి. అందుకోసం కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

వెనిగర్.. స్టౌ దగ్గర కిచెన్ వస్తే వెనిగర్ యూజ్ చేస్తే సమస్య తగ్గుతుంది. ఓ కప్పు నీటిలో 3 కప్పుల వెనిగర్ వేసి కాస్తా బేకింగ్ సోడా, నిమ్మరసం కలపాలి. ఈ మిశ్రమాన్ని పోసి సింక్ క్లీన్ చేయాలి. దీని వల్ల మరకలు, మురికి కూడా దూరమవుతుంది.

నాఫ్తలీన్ బాల్స్.. సింక్‌లోని వాసనని దూరం చేయడానికి ఈ బాల్స్ హెల్ప్ చేస్తాయి. వీటిని మనం బాత్‌రూమ్స్, అల్మారాల్లో పెడతారు. అయితే వీటిని సింక్‌లోపల కాకుండా కింద పైప్ దగ్గర పెట్టండి. దీని వల్ల వాసన దూరమవుతుంది.

నిమ్మ తొక్కలు.. నిమ్మతొక్కలని వాడడం వల్ల సింక్ క్లీన్ అవుతుంది. అందుకోసం నిమ్మరసం పిండి అందులో ఉప్పు వేసి సింక్ వేసి రుద్దండి. అలానే అరగంట ఉంచి తర్వాత క్లీన్ చేస్తే సింక్ క్లీన్ అవుతుంది. మంచి స్మెల్ వస్తుంది.

పెప్పర్‌మింట్ ఆయిల్.. కిచెన్ సింక్ నుండి స్మెల్‌ని దూరం చేసేందుకు పెప్పర్‌మింట్ ఆయిల్ హెల్ప్ చేస్తుంది. స్ప్రే బాటిల్‌లో కొద్దిగా నీరు పోసి అందులో 10 చుక్కల పిప్పరమెంట్ ఆయిల్ వేసి దీనిని స్ప్రే చేయాలి. దీని వల్ల స్మల్ దూరమవుతుంది.

సబ్బు, బేకింగ్ సోడా, రాక్ సాల్ట్.. సింక్ క్లీన్ చేయడానికి సాధారణంగా సబ్బు, బేకింగ్ సోడా, రాకింగ్ సాల్ట్‌తో క్లీన్ చేయొచ్చు. వీటిని కలిపి కిచెన్ సింక్‌ని క్లీన్ చేయొచ్చు. దీని వల్ల చాలా వరకూ సింక్ క్లీన్ అవుతుంది. స్మెల్ కూడా దూరమవుతుంది.

వేడి నీరు..అదే విధంగా వారానికి ఓ సారైనా వేడి నీరు పోయండి. దీని వల్ల జిడ్డు మరకలు, వ్యర్థాలు బయటకి వెళ్తాయి. దీంతో పాటు డ్రైనేజీ క్లీన్ చేస్తుండాలి. దీని వల్ల సింక్ ఎక్కువగా స్మెల్ రాదు.



శీతాకాలంలో వాతావరణం ఎఫెక్ట్ జుట్టుపై ఎక్కువ పడుతుంది. ఈ సీజన్‌లో చలిగాలుల ప్రభావం, వాతావరణంలో ఉండే తేమ, పొగమంచు.. వంటి కారణాల వల్ల జుట్టు పొడిబారుతుంది, అట్టలా మారుతుంది, చిక్కులు కూడా ఎక్కువగా పడుతుంది. హెల్తీ హెయిర్ ఉన్నవారి పరిస్థితే ఇలా ఉంటే.. డ్రై హెయిర్ ఉన్నవారి బాధలు చెప్పనవసరం లేదు. చలికాలంలో చల్లని గాలుల జుట్టులోని నూనె తీసివస్తాయి, జుట్టును డీహైడ్రేట్ చేస్తాయి. ఈ సీజన్‌లో మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, మృదువుగా మార్చుకోవడానికి.. కొన్ని న్యాచురల్ హెయిర్ మాస్కులు సహాయపడతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

తేనె, పాలతో.. ఈ సీజన్‌లో డ్రై హెయిర్ సమస్యను దూరం చేయడానికి, చిక్కులు సమస్యను తగ్గించుకోవడానికి.. తేనె, పాల హెయిర్ మాస్క్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. తేనె జుట్టుకు తేమనందిస్తుంది. పాలలోని ప్రొటీన్లు, అమినో యాసిడ్స్ మీ జుట్టును లోతుగా హైడ్రేట్ చేస్తాయి. వాటిని మృదువుగా ఉంచుతాయి. జుట్టు చిక్కులు విడదీస్తాయి. మీ మాస్క్ వేసుకోవడానికి.. అరకప్పు పాలలో.. రెండు టేబుల్ స్పూన్ల తేనె వేసి మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు మాస్క్‌లా అప్లై చేసుకోండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత ఘాడత తక్కువగా ఉన్న షాంపూతో తలస్నానం చేయండి. ఈ మాస్క్ వారానికి రెండుసార్లు వేస్తే.. జుట్టు హెల్తీగా, సిల్కీగా ఉంటుంది. హెయిర్ గ్రోత్‌ను కూడా ప్రోత్సహిస్తుంది.

అరటి పండు, కొబ్బరి నూనెతో.. అరటిపండ్లలోని విటమిన్లు, మెగ్నీషియం, పొటాషియం , సిలికాన్ వంటి పోషకాలు జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతాయి. కొబ్బరి నూనె జుట్టును హైడ్రేటింగ్‌గా ఉంచడంతో పాటు అనేక ప్రయోజనాలు అందిస్తుంది. ఈ మాస్క్ పొడిబారిన జుట్టును పట్టులా మారుస్తుంది, చిక్కులు పడకుండా చేస్తుంది. ఈ మాస్క్ తయారు చేసుకోవడానికి.. బాగా పండిన మెత్తటి అరటి పండులో.. రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేసి మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని జుట్టు మాస్క్‌లా అప్లై చేయండి. మీ జుట్టును షవర్ క్యాప్‌తో

# శీతాకాలం ఈ మాస్క్ అప్లై చేస్తే..





కవర్ చేసి.. 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మంచి రిజల్ట్స్ ఉంటాయి.

అవకాడో, కొబ్బరి పాలతో.. అరకప్పు కొబ్బరిపాలలో మూడు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్, రెండు టేబుల్ స్పూన్ల అవకాడో గుజ్జు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కురులకు అప్లై చేసి 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత మైల్డ్ షాంపూ ఉపయోగించి తలస్నానం చేసి, నాణ్యమైన కండిషనర్ అప్లై చేసుకోవాలి. ఈ ప్యాక్‌లో మనం ఉపయోగించే అవకాడో కురులకు తగినంత తేమ అందించి అవి ప్రకాశవంతంగా కనిపించేలా చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది.

కలబంద, ఆలివ్ ఆయిల్ మాస్క్.. కలబంద.. జుట్టుకు పెట్టడం వల్ల జుట్టులో సహజసిద్ధమైన తేమ నిలిచి ఉంటుంది. కలబందను ఆలవ్ ఆయిల్‌తో మిక్స్ చేసి అప్లై చేస్తే... పొడిబారిన, చిట్లిన జుట్టును మృదువుగా ఆరోగ్యంగా మారుస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల తాజా కలబంద గుజ్జులో మూడు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్ కలపండి. మాడుకు, జుట్టుకు ఈ మిశ్రమాన్ని అప్లై చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనిచ్చి.. గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయండి. ఈ మాస్క్ స్కాల్ప్‌ను శాంతపరచి, జుట్టును ఆరోగ్యంగా ఉంచుతుంది.

# డయాబెటిస్ ఉందా..?











డయాబెటిస్.. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మానవాళిని పట్టి పీడిస్తున్న అతిపెద్ద ఆరోగ్య సమస్య. మన దేశంలోనూ డయాబెటిస్ కేసులు విస్తృతంగా పెరుగుతున్నాయి. విస్తృతిపై (ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రిసెర్చ్) చేసిన ఓ అధ్యయనం తాజాగా యూకేకు చెందిన మెడికల్ జర్నల్ లాన్‌సెట్‌లో ప్రచురితమైంది. ఆ అధ్యయనం ప్రకారం ప్రస్తుతం మన దేశంలో మధుమేహుల సంఖ్య 10 కోట్ల మార్కును దాటింది. మధుమేహం సైలెంట్ కిల్లర్. దీర్ఘకాలం పాటు బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో లేకపోతే.. కిడ్నీ, నరాల సమస్యలు, హైపర్‌టెన్షన్, గుండె సమస్యల ముప్పు పెరుగుతుంది. చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, మానసిక ఒత్తిళ్లు కారణంగా డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంది. అంతేకాగు, జన్యుపరమైన కారణాల వల్ల కూడా షుగర్ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. మీ కుటుంబంలో ఎవరైనా.. షుగర్ వ్యాధితో బాధపడుతుంటే, మీకు మధుమేహం ముప్పు పొంచిఉన్నట్లే. మీరు షుగర్ వ్యాధి బారిన పడకుండా.. మరింత శ్రద్ధ తీసుకోవాలసిన అవసరం చాలానే ఉంది. పోషకాహార నిపుణురాలు లీమా మహాజన్ మీరు తీసుకోవాలసిన 5 జాగ్రత్తల గురించి ఇన్‌స్టా గ్రామ్ స్టోరీలో వివరించారు.

తగినంత ప్రొటీన్ తీసుకోండి.. ఆరోగ్యంగా ఉండటానికి ప్రొటీన్ అత్యవసరం. అమైనో ఆమ్లాలతో కూడిన ఇది కణజాలాల తయారీ, మరమ్మతు, దృఢత్వంలో కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో జరిగే జీవక్రియలన్నీ వీటి రూపంలోనే సాగుతాయి. గ నిరోధక వ్యవస్థ సక్రమంగా పని చేయటానికి, హార్మోన్ల నియంత్రణకు, కండరాల దృఢత్వానికివి కీలకం. అంతేకాదు, ప్రొటీన్ మన కడుపును నిండుగా ఉంచి, అతిగా తినకుండా నిరోధిస్తుంది. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. ప్రతిరోజూ మీ శరీర బరువుకు కనీసం 1 గ్రాము ప్రొటీన్ తీసుకోండి.

పిండి పదార్థాలు మనకు శత్రువు కాద కానీ, అతిగా తీసుకోవడం మంచిది కాదు. మీ డైట్‌లో కార్బోహైడ్రేట్లను తక్కువగానే తీసుకోండి. వాటికి బదులుగా, ప్రొటీన్లు, కూరగాయలు, చిక్కుళ్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు మీ ఆహారంలో తీసుకోండి. ఇవి మీ రక్తప్రవాహంలోకి గ్లూకోజ్‌ను నెమ్మదిగా విడుదల చేస్తాయి. మీ బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి.

యాపిల్ సైడర్ వెనిగర్ తీసుకోండి.. బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచడానికి.. యాపిల్ సైడర్ వెనిగర్ సహాయపడుతుంది. మీ భోజనానికి 30 నిమిషాల ముందు గ్లాస్ వాటర్‌లో ఒక టేబుల్ స్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్ మిక్స్ చేసి తీసుకోండి. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది, భోజనానంతర చక్కెర స్పైక్‌లను మెయింటేన్ చేస్తుంది.

భోజనానికీ.. భోజనానికీ మధ్య గ్యాప్ ఇవ్వండి.. ప్రతి భోజనం మధ్య 4-5 గంటల గ్యాప్ ఇవ్వండి. రాత్రి 7 గంటల ముందే భోజనం పూర్తి చేసేయడానికి ప్రయత్నించండి. అంతేకాదు, నేట్ క్రేవింగ్స్‌ను అదుపులో ఉంచుకోండి. ఈ ఉపవాస కాలంలో మన శరీరం గ్లూకోజ్‌ను సమర్థవంతంగా ప్రాసెస్ చేస్తుంది, అనవసరమైన బ్లడ్ షుగర్ స్పైక్‌లను నివారిస్తుంది.

రోజూ వ్యాయామం చేయండి.. శారీరకంగా యాక్టివ్‌గా ఉండటానికి ప్రయత్నించండి. 30 ఏళ్ల లోపుంటే పరుగు, జిమ్‌కు వెళ్లవచ్చు..ఆపై వయసు వారు నడక, ఎరోబిక్స్, యోగా లాంటివి చేస్తే ఆరోగ్యం బాగుంటుంది. రోజులో కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేస్తే మంచిదని నిపుణులు అంటున్నారు.

# ఈ నూనెలతో మసాజ్ చేస్తే పొడిబారకుండా స్కిన్ మెరుస్తుంది..







చలికాలంలో ఈ నూనెలతో మసాజ్ చేస్తే పొడిబారకుండా స్కిన్ మెరుస్తుంది.. చలికాలంలో స్కిన్ కేర్ అనేది చాలా ముఖ్యం. ఎందుకంటే చల్లి వాతావరణంలో రంధ్రాలు బిగుతుగా ఉంటాయి. కాబట్టి, చర్మం ఎక్కువగా మురికి లేకుండా, తాజాగా ఉన్నప్పటికీ కొన్ని సమస్యలొస్తాయి. వాటిని దూరం చేసుకోవాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో చర్మాన్ని కాపాడుకోవాలంటే ఎలాంటి టిప్స్ పాటించాలో తెలుసుకోండి.

ఎందుకు పొడిబారుతుంది.. చలికాలంలో చర్మ సమస్యలు రావడం చాలా కామన్. చల్లని గాలుల కారణంగా చర్మం నుండి తేమ ఆవిరైపోతుంది. దీంతో స్కిన్ డ్రైగా మారుతుంది. బయట వచ్చే చల్లని ఉష్ణోగ్రతల కారణంగా బాడీ లోపల వేడిని స్టోర్ చేసేందుకు ట్రై చేస్తుంది. దీంతో రక్త ప్రసరణ తగ్గుతుంది. చర్మంలో ఆయిల్ స్రావాన్ని తగ్గిస్తుంది. దీని వల్ల స్కిన్ డ్రైగా మారతుంది. దీనికోసం చర్మం పొడిబారకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో తెలుసుకోండి.

ఫేస్ ప్యాక్స్.. ఆయుర్వేద ఫేస్ ప్యాక్స్ సహజ పదార్థాలను కలిగి ఉంటుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేసి పొడిబారకుండా చేస్తుంది. ఇది చర్మాన్ని తాజాగా ఉంచుతుంది. ఆయుర్వేదంలో కొన్ని అత్యుత్తమ ఫేస్‌ప్యాక్స్ ఉన్నాయి. రకరకాల ఫేస్‌ప్యాక్స్‌ని తయారు చేసుకుని వాడొచ్చు.

ఏయే ప్యాక్స్.. ప్యాక్స్‌లో ఎక్కువగా పాలు, బాదం, రోజ్ వాటర్‌తో ప్యాక్ వేసుకోవచ్చు. వీటితో పాటు బొప్పాయి, తేనె, అరటిపండు, కలబంద, పాలు, తేనె, అలోవేరా, మీగడ వీటని ఉపయోగించి ప్యాక్ వేసుకుంటే చాలా వరకూ చర్మంలో తేమ పెరిగి పొడిబారడం తగ్గుతుంది.

ఆయిల్ మసాజ్.. చలికాలంలో చర్మంలో నూనె ఉత్పత్తిని పెంచుతుంది. ఆయిల్ మసాజ్ చాలా మంచిది. అందుకోసం ఏ ఆయిల్స్ వాడాలో తెలుసుకోండి. బాదం నూనె, భృంగరాజ్ ఆయిల్, మంచి నూనె ఇవన్నీ కూడా చర్మానికి మేలు చేస్తాయి..

ఏ నూనె వాడితే ఏ లాభాలు.. వేప నూనె.. ఇది అన్ని చర్మాలకు సూట్ అవుతుంది. వాపు, ఇన్ఫెక్షన్, మొటిమలు, చర్మ అలర్జీలని తగ్గిస్తుంది.

కొబ్బరినూనె : ఇది దద్దర్లు, ఎరుపెక్కడ, చిన్న ఇన్ఫెక్షన్లని దూరం చేస్తుంది.

బాదం నూనె : మొటిమలని తగ్గించి చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది.

షాదావరి : షాదావరి ఆయిల్‌లో యాంటీ ఏజింగ్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది డ్రైనెస్ సమస్యని దూరం చేస్తుంది. చర్మాన్ని దృఢంగా, సాగేలా చేస్తుంది.

భృంగరాజ్ ఆయిల్ .. భృంగరాజ్ ఆయిల్ మొటిమలు, చర్మ సమస్యల్ని తగ్గిస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు.

# పీఎఫ్ అకౌంట్ నుంచి డబ్బులు తీస్తున్నారా?

ఉద్యోగం చేసే అందరికీ పీఎఫ్ అకౌంట్ ఉంటుందన్న విషయం తెలిసిందే. దీనిని ఈపీఎఫ్ఓ నిర్వహిస్తుంటుంది. అయితే దీనిపై కేంద్రం వార్షిక ప్రాతిపదికన వడ్డీ చెల్లిస్తుంటుంది. మరి చాలా మంది పీఎఫ్ అకౌంట్ నుంచి డబ్బులు విత్‌డ్రా చేసుకునేందుకు చూస్తుంటారు. అయితే ఈ సమయంలో మీరు చేసే కొన్ని మిస్టేక్స్‌తో ఆ డబ్బులు రాకపోవచ్చు.
ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్.. ఉద్యోగం చేసే దాదాపు ప్రతి ఒక్కరికీ ఉంటుంది. ఈపీఎఫ్ఓ ఆధ్వర్యంలో ఇది నడుస్తుంది. ఉద్యోగుల వేతనాల్లో నుంచి 12 శాతం పీఎఫ్ అకౌంట్‌కు బదిలీ అవుతుంది. ఇదే సమయంలో యాజమాన్యం కూడా అంతే మొత్తంలో పీఎఫ్ ఖాతాలో నగదు జమ చేయాల్సి ఉంటుంది. ఇక పీఎఫ్ ఖాతాలోని నగదుపై వడ్డీ వస్తుంది. కేంద్రం ప్రస్తుతం వార్షికంగా 8.15 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. పీఎఫ్ అకౌంట్లో నుంచి డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చు. వేర్వేరు కారణాలతో ఫలానా దానికి ఇంత శాతం అని ఉంటుంది. దీనిని నేరుగా ఈపీఎఫ్ఓ మెంబర్స్ పోర్టల్ ద్వారా అప్లై చేసుకోవచ్చు. అయితే మీరు చేసే కొన్ని చిన్న చిన్న పొరపాట్లతో మీ అప్లికేషన్ తిరస్కరణకు గురికావొచ్చు. అవేంటో చూద్దాం.
మీరు క్లెయిమ్‌లో పేర్కొన్న సమాచారం .. ఈపీఎఫ్ డేటాబేస్‌లో ఉన్న దానితో సరిపోలకపోవచ్చు. అప్పుడు ఆ క్లెయిమ్ తిరస్కరణకు గురవుతుంది. అందుకే మీరు డీటెయిల్స్ అన్నీ ఎంటర్ చేశాక.. ఒకసారి క్రాస్ చెక్ చేసుకోవడం మంచిది. ఎక్కువగా ఇది పేరు, పుట్టిన తేదీ, జాయినింగ్ తేదీ, సంస్థను వీడే తేదీ, బ్యాంక్ అకౌంట్ నంబర్, ఇ-కేవైసీ సరిగా లేకపోవడం వంటి కారణాలతో మీ క్లెయిమ్ తిరస్కరణకు గురవుతుందని చెప్పొచ్చు. ఈపీఎఫ్ విత్‌డ్రాయల్ క్లెయిమ్ రిజెక్ట్ అయ్యేందుకు కారణాలేంటి? వీటిని ఎలా కరెక్షన్ చేసుకోవాలో చూద్దాం. ఈపీఎఫ్ రికార్డుల్లో ఆధార్ కార్డులో ఉన్న మాదిరి పేరు ఉంటుంది. అది మీరు క్లెయిమ్‌లో సరిగా పేర్కొన్నారో లేదో తెలుసుకోవాలి. ఒకవేళ మీ పేరులో మిస్టేక్ ఉన్నట్లయితే మీరు జాయింట్ డిక్లరేషన్ సమర్పించాలి. డేట్ ఆఫ్ బర్త్‌లో మిస్‌మ్యాచ్ అయితే కూడా క్లెయిమ్ తిరస్కరిస్తుంది ఈపీఎఫ్ఓ. అప్పుడు ఈపీఎఫ్ఓ రికార్డుల్లో లేదా ఆధార్‌లో ఉన్న మాదిరిగా పుట్టిన తేదీని అప్‌డేట్ చేసుకోవడం మంచిది. ఈపీఎఫ్ఓ రికార్డుల్లో మీ కేవైసీ పూర్తి చేసుకోవాలి. అంటే మీ నో యువర్ కస్టమర్ ప్రాసెస్ పూర్తయితేనే క్లెయిమ్ యాక్సెప్ట్ చేస్తుంది. మీ భాగస్వామి కాకుండా వేరొకరితో కలిసి జాయింట్ బ్యాంక్ అకౌంట్ ఉన్న పక్షంలోనూ పీఎఫ్ క్లెయిమ్ తిరస్కరణకు గురికావొచ్చు. ఈపీఎఫ్ఓ .. ఇండివిడ్యువల్ బ్యాంక్ అకౌంట్ లేదా మీ జీవిత భాగస్వామితో కలిసి ఉన్న జాయింట్ బ్యాంక్ అకౌంట్లో డబ్బులేస్తుంది. బ్యాంక్ అకౌంట్ వివరాలు కూడా సరిగా ఉండాలి. వీటిల్లో బ్యాంక్ అకౌంట్ నంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్, బ్యాంక్ పేరు, బ్రాంచ్ డీటెయిల్స్ సరిపోలాలి. విలీనం కారణంగా బ్యాంక్ పేరు లేదాలో ఏదైనా మారితే క్లెయిమ్ చేయకముందే ఈపీఎఫ్ఓ రికార్డుల్లో వాటిని అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. ఆధార్ కార్డుతో ఈపీఎఫ్ఓ లింక్ చేయని పక్షంలో కూడా క్లెయిమ్ రిజెక్ట్ అవుతుంది. అందుకే ఈ ప్రక్రియ కూడా ముందే చేసుకోవడం ఉత్తమం. సంస్థలో చేరిన తేదీ.. సంస్థ నుంచి బయటికి వచ్చిన తేదీ వంటి వివరాలు కూడా సరిగా ఎంటర్ చేయాలి. వీటిల్లో ఏదైనా పొరపాట్లు ఉంటే సదరు సంస్థను సంప్రదించి వివరాలు అప్డేట్ చేసుకోవాలి. విత్‌డ్రాయల్ ఫారం కూడా సరైనది ఎంచుకోవాలి. రాంగ్ అప్లికేషన్ ఫాంతో మీ క్లెయిమ్ తిరస్కరణకు గురవుతుంది.




# రుద్రవరంలో పెద్దమ్మ ( దేవర) జాతరకు శ్రీకారం.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



మండల కేంద్రం రుద్రవరంలో ఈనెల 20, 21 తేదీలలో నిర్వహించే పెద్దమ్మ (దేవర) జాతరకు గ్రామ పెద్దలు బుధవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని పెద్దమ్మ గుడి దగ్గర సాంప్రదాయం ప్రకారము ముడుపు కట్టి పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని నలుదిక్కుల హద్దులు ఏర్పాటు చేసి హద్దుల దగ్గర అంబలి పోసి పూజలు నిర్వహించారు. అలాగే గ్రామంలో అన్ని వీధుల్లో దున్నపోతును ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఈనెల 20,21 తేదీలలో నిర్వహించే పెద్దమ్మ దేవరకు శ్రీకారం చుట్టామని గ్రామంలో ఇప్పటినుంచి మే 3వ తేదీ వరకు గ్రామంలో ఎలాంటి మాంసాహారాలు భుజించడం, వివాహాది శుభకార్యములు చేయకూడదన్నారు. గ్రామంలోని ప్రజలు పెద్దమ్మ (దేవర )జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## డ్రైనేజీలో పడిపోతున్నారని విషయం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి దృష్టి

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



భూమా అఖిలప్రియ గారి ఆదేశాలతో చాగలమర్రిలో ఇరుకుగా ఉన్న అహోబిలం రహదారిలో బసవన్న గుడి దగ్గర అనేకమంది డ్రైనేజీలో పడిపోతున్నారని విషయం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి దృష్టికి వెళ్లడంతో మీూరా గారి ఆదేశాల మేరకు ఈరోజు అధికారులు ఆ డ్రైనేజీని పరిశీలించి సమస్య నివారణ దిశగా అంచనాలు వేసి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.లి

# ఫారెన్ టూర్ వెళ్తున్నారా?

విహార యాత్రలకు వెళ్తున్నారా? ఏ దేశం వెళ్లాలి, ఎన్ని రోజులు ఉండాలి అనే అన్ని ఏర్పాట్లూ చేసుకున్నారా? మరి విదేశాల్లో ఏదైనా అనుకోని కష్టం వస్తే ఆదుకునే ట్రావెల్ ఇన్సూరెన్స్ తీసుకోవడం మర్చిపోవద్దు.
ప్రస్తుత రోజుల్లో విదేశీ టూర్లు వెళ్తున్న వారి సంఖ్య పెరిగింది. ఒక్కో సీజన్‌లో ఒక్కో దేశం వెళ్లి సరదాగా గడిపి వచ్చేందుకు ఇష్టపడుతున్నారు. అనుకున్నదే తడవుగా విమానం ఎక్కేస్తున్నారు. అయితే, విదేశాలకు వెళ్లినప్పుడు కొన్నిసార్లు మెడికల్ ఎమర్జెనీ ఎదురుకావచ్చు. కొన్నిసార్లు తమ విలువైన వస్తువులు పోగొట్టుకోవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో ఆదుకుని, ఆర్థిక నష్టాన్ని ట్రావెల్ ఇన్సూరెన్స్ భర్తీ చేస్తుంది. డిసెంబరు- జనవరి నెలల్లో ఈ ఇన్సూరెన్స్ అవసరం అధికంగా ఉంటుందని పలు నివేదికలు చెబుతున్నాయి. అంతే కాదు కొన్ని దేశాలకు వెళ్లాలంటే ప్రయాణ బీమా తప్పనిసరి కూడా. మరి అలాంటి ముఖ్యమైన ట్రావెల్ ఇన్సూరెన్స్ మర్చిపోవద్దు. మన దేశం నుంచి ప్రతి ఏటా వేలాదిమంది స్టూడెంట్స్, పర్యటకులు, వ్యాపారవేత్తలు విదేశాలకు వెళ్తుంటారు. వారి అవసరాలకు తగ్గట్టుగా ట్రావెల్ ఇన్సూరెన్స్ పాలసీలు అందుబాటులో ఉంటాయి. ఆరోగ్య అత్యవసర పరిస్థితి ఎప్పుడైనా రావచ్చు. అందుకు రక్షణ కల్పించే పాలసీ తీసుకోవాలి. అన్ని రకాల చికిత్సలకూ ఇది వర్తించాలి. సాధారణంగా ప్రయాణ బీమా తక్కువ ప్రీమియానికే లభిస్తాయి. ఒకేసారి కుటుంబం మొత్తానికి తీసుకోవచ్చు. ఒకే పాలసీతో ఎన్నో ప్రయాణాలకు ఉపయోగపడే విధంగానూ ఉంటాయి. ఇలాంటి పాలసీలు ముఖ్యంగా వ్యాపారవేత్తలకు సరిపోతాయని చెప్పవచ్చు. ఒకటికి మించి దేశాలకు ప్రయాణించే వారు ఆయా దేశాలన్నింటిలోనూ వర్తించేలా ఒకే పాలసీని తీసుకోవచ్చు.



ఆర్థిక భద్రత.. ప్రయాణాల్లో చాలామందికి ఎదురయ్యే అనుభవం.. సరైన సమయానికి సామగ్రి అందకపోవడం. ఇలాంటి సమయాల్లో ప్రయాణ బీమా వారికి నష్ట పరిహారం అందిస్తుంది. పర్యటకులూ తమ సామగ్రి అందకపోతే.. బీమా కంపెనీ ఇచ్చే పరిహారంతో కొత్త వాటిని కొనుగోలు చేయొచ్చు. విదేశీ ప్రయాణాలే కాకుండా, దేశీయంగా పర్యటించేటప్పుడూ ఈ బీమా పాలసీని కొనుగోలు చేయొచ్చు. ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంల ద్వారా ఇన్సూరెన్స్ పాలసీలను సులభంగా కొనుగోలు చేయొచ్చు. ఇన్సూరెన్స్ కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి మీకు కావాల్సిన విధంగా పాలసీని ఎంపిక చేసుకోవచ్చు. ప్రయాణ వ్యవధి, ఎంత మొత్తానికి బీమా కావాలి, ప్రయాణం రద్దు, ఆరోగ్య అవసరాల్లాంటివన్నీ పాలసీలో ఉండేలా చూసుకోవాలి. ఇన్సూరెన్స్ కంపెనీలు ఆయా దేశాల్లోని కొన్ని ఆసుపత్రులతో ఒప్పందం చేసుకొని ఉంటాయి. ఆ జాబితాను ఒకసారి చెక్ చేయాలి. ప్రయాణ బీమా తీసుకునేటప్పుడు మీ పర్యటన రోజులన్నింటికీ వర్తించేలా చూసుకోవాలి. ప్రయాణం ప్రారంభమై ఇంటికి తిరిగి వచ్చేదాకా పాలసీ కొనసాగేలా ఉండాలి. మినహాయి ంపులు, పరిమితులు ముందే తెలుసుకోవాలి. ముందస్తు వ్యాధుల చికిత్సకు వర్తిస్తుందా లేదా చూసుకోండి. కొన్ని ప్రాంతాలకు వెళ్లినప్పుడు ప్రత్యేక అవసరాలు ఉండొచ్చు. వాటికీ పాలసీ వర్తించేలా చూసుకోవాలి. ఏ క్షణమైనా మీకు సేవలను అందించేలా సహాయ కేంద్రాలు పనిచేస్తాయా? మీరు వెళ్లే ప్రాంతాల్లో ఎన్ని ఆసుపత్రులతో ఒప్పందాలున్నాయి అనే విషయాన్ని ముందే తెలుసుకోవడం మంచిది.




## “అంగవైకల్యం అడ్డు కాదు -- ప్రోత్సాహం ఉంటే ప్రతిభ రాష్ట్ర స్థాయికి”

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

నంద్యాల జిల్లా అయ్యలూరులోని ాం= ఇంజినీరింగ్ కాలేజ్ కు చెందిన బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి పీ. భరత్ కుమార్ డ్రాగన్ బోట్ మరియు కయాకింగ్ క్రీడలో ప్రతిభ చూపుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభా కనబరిచినపి.భరత్ కుమార్ కు ఏప్రిల్ 11, 12 లో జరుగు తేదీలలో విజయవాడ నగరంలో జరిగే డ్రాగన్ బోట్ మరియు కయాకింగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. శారీరక అంగవైకల్యం ఉన్నప్పటికీ క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని కళాశాల యాజమాన్యం పేర్కొంది.ఈ సందర్భంగా కళాశాల వీ.ఐ. శ్రీ ఎం.డి. దినేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీ వై. హరిప్రసాద్ రెడ్డి, ఎఉా శ్రీ నరసింహరావు, పీ.డి. విల్సన్ కుమార్ గారు భరత్ కుమార్ ను అభినందిస్తూ, “అంగవైకల్యం అడ్డు కాదు -- సరైన ప్రోత్సాహం ఉంటే ప్రతిభ ఎక్కడికైనా చేరుతుంది” అని పేర్కొన్నారు.భరత్ కుమార్ రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



రాబోవు వేసవి దృష్ట్యా... తాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని డి ఎల్ డి ఓ , సోమిరెడ్డిపల్లె పంచాయతీ ప్రత్యేక అధికారి శేషయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన ఎంపీపీ వీర నారాయణరెడ్డి, ఎంపీడీవో రామచంద్రారెడ్డి లతో కలిసి మండల పరిషత్ సభా భవనంలో అధికారులు , సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, మండల పరిషత్ పరిపాలన అధికారి నరసయ్య, డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీనివాసులు, విజయభారతి, పి ఆర్ ఏఈ మురళి , పంచాయతీ అభివృద్ధి అధికారి గంపా వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# 14 దేశాల జాతీయ అవార్డులు అందుకున్న విశ్వగురు!

ప్రధాని నరేంద్ర మోదీ ఛరిష్మా, ఖ్యాతి, ఆయన ఫాలోయింగ్ గురించి కొత్తగా చెప్పాల్సిన పని లేదు. కేవలం మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోని అన్ని దేశాల్లో కూడా ప్రధాని నరేంద్ర మోదీ పేరు మారుమోగిపోతూ ఉంటుంది. ఈ క్రమంలోనే ఎన్నో దేశాలు ప్రధాని మోదీని అవార్డులతో సన్మానించాయి. ఈ క్రమంలోనే ఈ పదేళ్లలో 14 దేశాలు జాతీయ అవార్డులు అందుకున్నట్లు తాజాగా కేంద్రం వెల్లడించింది.
నరేంద్ర మోదీ. ఇప్పుడు ఈ పేరు వింటే కేవలం భారత దేశంలోనే కాదు ప్రపంచ దేశాల్లో కూడా ఒక బ్రాండ్. 2014 లో తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ.. ఆ తర్వాత జరిగిన 2019 ఎన్నికల్లో మరోసారి గెలిచి రెండోసారి ప్రధానిగా ఎన్నికయ్యారు. ఇప్పుడు 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని అటు నరేంద్ర మోదీ, ఇటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఎదురుచూస్తున్నారు. అయితే ప్రధానిగా పాలన సాగించిన ఈ 10 ఏళ్లలో భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఎంతో ఖ్యాతిని గడించారు. ఈ క్రమంలోనే చాలా దేశాలు తమ దేశ అత్యున్నత జాతీయ పురస్కారాలను ప్రధాని నరేంద్ర మోదీకి బహూకరించాయి. ద్వైపాక్షిక, ప్రాంతీయ, గ్లోబల్‌తో సహా వివిధ స్థాయిల్లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి గుర్తింపుగా వివిధ దేశాలు ఆయనకు అత్యున్నత జాతీయ అవార్డులను అందుకున్నారు. 2014 లో ప్రధాని నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించి నప్పటి నుంచి 14 దేశాల అత్యున్నత జాతీయ అవార్డులను అందుకున్నారని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభకు వెల్లడించింది. విదేశాంగ శాఖ సహాయమంత్రి వి మురళీధరన్ ఒక ప్రశ్నకు సమాధానమి చ్చారు. 2018లో ఐక్యరాజ్యస మితి అత్యున్నత పర్యావరణ అవార్డును ప్రధాని మోదీ అందుకున్నారని మురళీధరన్ వెల్లడించారు.ఇక భారత ప్రధానికి వివిధ దేశాలు అత్యున్నత పురస్కారాలను అందిం చడం అనేది ద్వైపాక్షిక, ప్రాంతీయ, ప్రపంచ స్థాయిలో నరేంద్ర మోదీ చూపించిన రాజనీ తిజ్ఞత, నాయకత్వానికి స్పష్టమైన గుర్తింపు అని పేర్కొన్నారు. ఇది అంతర్జాతీయ వేదికపై గ్లోబల్ సౌత్‌కు మద్దతివ్వడం.. ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను చేరుకోవడంతో సహా ప్రధానమంత్రి నాయకత్వంలో భారత్ గుర్తింపును ప్రతిబింబిస్తుందని కేంద్ర మంత్రి వి మురళీధరన్ తెలిపారు.



2014 లో అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్రమోదీ అందుకున్న అవార్డులు- ఇచ్చిన దేశాలు.. 2016 లో ఆఫ్ఘనిస్తాన్ స్టేట్ ఆర్డర్ ఆఫ్ ఘాజీ అమీర్ అమానుల్లా ఖాన్ అవార్డు 2018 ఫిబ్రవరిలో పాలస్తీనా నుంచి గ్రాండ్ కాలర్ పాలస్తీనా.. 2018 అక్టోబర్లో ఐక్యరాజ్యసమితి నుంచి యూఎన్ ఛాంపియన్ ఆఫ్ ది ఎర్త్ అవార్డు.. 2019 ఏప్రిల్‌లో యూఏఈ నుంచి ఆర్డర్ ఆఫ్ జాయెద్ 2019 ఏప్రిల్‌లో రష్యా నుంచి ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆంద్రూ.. 2019 జూన్‌లో మాల్దీవులు నుంచి ఆర్డర్ ఆఫ్ ది డిస్టింగ్విష్ రూల్ ఆఫ్ ఇజుద్దీన్.. 2019 ఆగస్ట్‌లో బహ్రెయిన్ నుంచి కింగ్ హమద్ ఆర్డర్ ఆఫ్ ది రినైసెన్స్.. 2020 డిసెంబర్‌లో సంయుక్త రాష్ట్రాలు నుంచి లెజియన్ ఆఫ్ మెరిట్ 2021 డిసెంబర్‌లో భూటాన్ నుంచి ఆర్డర్ ఆఫ్ ది డ్రాగన్ కింగ్.. 023 మేలో ఫిజీ నుంచి ఆర్డర్ ఆఫ్ ఫిజీ.. 2023 మేలో పాపువా న్యూ గినియా నుంచి ఆర్డర్ ఆఫ్ లోగోహు.. 2023 జూన్‌లో ఈజిప్ట్ నుంచి ఆర్డర్ ఆఫ్ ది నైలు.. 2023 జూలైలో ఫ్రాన్స్ నుంచి గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ ఆనర్.. 2023 ఆగస్ట్‌లో గ్రీస్ నుంచి గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఆనర్

# నిందితులను మళ్లీ పార్లమెంటుకు తీసుకురానున్న పోలీసులు

అత్యంత కట్టుదిట్టమైన భద్రతా వలయంలో ఉండే పార్లమెంటులోకి దుండగులు చొరబడటం.. ఏకంగా లోక్‌సభలోకే వెళ్లి స్మోక్ దాడి చేయడం.. దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాం శంగా మారింది. అయితే ఈ ఘటనకు సంబంధించి నిందితులను అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు.. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో జరిగిన భద్రతా వైఫల్యాన్ని సీన్ రీక్రియేషన్ చేయాలని భావిస్తున్నారు.
పార్లమెంటుపై బుధవారం జరిగిన దాడి యావత్ దేశాన్ని తీవ్ర కలవరపాటుకు గురి చేసింది. అత్యంత భద్రత గల పార్లమెంటులోకి చొరబడిన ఆగంతకులు స్మోక్ దాడి చేసి నినాదాలు చేయడంతో తీవ్ర భద్రతా ఉల్లంఘన చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటివరకు ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పార్లమెంటు ఆవరణ, లోక్‌సభలో జరిగిన స్మోక్ దాడిని రీ క్రియేషన్ చేయాలని ఢిల్లీ పోలీసులు యోచిస్తున్నారు. అయితే ఘటన జరిగిన రోజే చేయాలని భావించినా అప్పుడు పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరుగుతుండటంతో భద్రత దృష్ట్యా ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. అయితే శని, ఆది వారాల్లో పార్లమెంటు సమావేశాలు లేనందున ఆ రోజుల్లో సీన్ రీక్రియేషన్ చేయాలని ఢిల్లీ పోలీసులు భావిస్తున్నారు.
పార్లమెంట్ లోపల, బయట కలర్ స్మోక్ వదిలిన ఘటనకు సంబంధించి.. ఈ దాడికి మాస్టర్ మైండ్‌గా భావిస్తున్న లలిత్ ఝా సహా ఆరుగురు నిందితులను ఇప్పటికే ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు దర్యాప్తు సందర్భంగా లలిత్ ఝాను పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఇక సాగర్ శర్మ, మనోరంజన్, నీలం కౌర్, అమోల్ షిండే ఢిల్లీ పోలీసుల కస్టడీలో ఉన్నారు. అయితే డిసెంబర్ 13 వ తేదీన పార్లమెంటులో జరిగిన కలర్ స్మోక్ ఘటనను రీక్రియేట్ చేయాలని ఢిల్లీ పోలీసులు యోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. లలిత్ ఝాతో పాటు సాగర్ శర్మ, నీలం కౌర్, మనోరంజన్, అమోల్ షిండేలను శని లేదా ఆది వారాల్లో పార్లమెంట్ వద్దకు తీసుకెళ్లి సీన్ రీక్రియేషన్ చేయనున్నట్లు తెలుస్తోంది.
4 అంచెల భద్రత, ఫుల్ బాడీ స్కానర్‌లను తప్పించుకొని నిందితులు కలర్ స్మోక్‌ను లోక్‌సభలోకి ఎలా తీసుకెళ్లరు.. లోక్‌సభలో తమ ప్రణాళికను ఎలా అమలు చేశారనే విషయాలను తెలుసుకునేందుకు ఈ సీన్ రీక్రియేషన్ ఉపయోగపడుతుందని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు పేర్కొన్నారు. అయితే బుధవారమే ఈ సీన్ రీక్రియేషన్ చేపట్టాలని ఢిల్లీ పోలీసులు భావించినప్పటికీ.. సభా కార్యకలాపాలు కొనసాగడం వల్ల అది సాధ్యం కాలేదు. శని, ఆదివారాల్లో పార్లమెంట్ సమావేశాలు లేకపోవ డంతో ఆ రోజుల్లో సీన్ రీక్రియేషన్ చేపట్టాలని పోలీసులు యోచిస్తున్నరు. ఈ సీన్ రీక్రియేష న్‌తో పాటు నిందితుల నుంచి మరిన్ని విష యాలు రాబట్టేందుకు ఢిల్లీ పోలీసులు అన్నిరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన నిందితులు.. సోషల్ మీడియాలో పరిచయం చేసుకుని.. గురుగ్రామ్‌లో వారు కలుసుకున్న ఫ్లాట్‌కు తీసుకెళ్లనున్నారు. అయితే పార్లమెంటుపై దాడి చేయడానికి ఆ ఫ్లాట్‌లోనే వారు ప్లాన్ రూపొందించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. మరోవైపు నిందితులు గత 15 రోజుల్లో ఎవరెవరికి ఫోన్ చేశారన్న జాబితాను కూడా పోలీసులు తయారు చేశారు. ఆ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వారందరికీ ఫోన్లు చేసి విచారించ నున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు కుట్ర పన్నింది ఆరుగురేనా.. లేకా వీరి వెనుక ఇంకె వరైనా పెద్ద వ్యక్తులు ఉన్నారా అనే కోణంలోనూ ఢిల్లీ పోలీసుల దర్యాప్తు కొనసాగు తోంది. పార్లమెంటుపై దాడి చేసిన ఘటనలో ముందు ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఈ కుట్రకు మాస్టర్ మైండ్ అని భావిస్తున్న ఆరో నిందితుడు లలిత్ ఝా గురువారం రాత్రి పోలీసుల ఎదుట లొంగిపో యాడు. దీంతో అతడిని పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు పార్లమెంట్‌లో అలజడి సృష్టించిన నలుగురు నిందితులకు ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు ఏడు రోజుల కస్టడీ విధించింది.



# లవ్ ఇన్సూరెన్స్ కంపెనీకి
# ఓటిటి పోటీ

లవ్‌టుడే, డ్రాగన్ , డ్యూడ్ సినిమాలతో సూపర్ హిట్స్‌ను ఖాతాలో వేసుకున్నాడు తమిళ యాక్టర్ ప్రదీప్ రంగనాథన్. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ తాజాగా విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ చిత్రంలో నటిస్తున్నాడు. కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీ ఏప్రిల్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. థియాట్రికల్ రిలీజ్‌కు ముందే ఈ మూవీకి డిజిటల్ ప్లాట్‌ఫాంలో కూడా మంచి డిమాండ్ ఏర్పడింది. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియోతో లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఓటీటీ డీల్ కుదిరినట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. నాలుగు వారాల థియాట్రికల్ రన్ తర్వాత మిడ్ మేలో ఈ మూవీ ఓటీటీ డెబ్యూ ఇవ్వనుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే రిలీజ్ చేసిన ట్రైలర్‌లో ప్రపంచం ఎక్కడికో వెళ్లిపోయింది.. మనమిప్పుడు 2040లో ఉన్నాం. కానీ ఒకడు లేని ఒక విషయాన్ని ఉందనే అంటున్నాడు.. ఉందండి.. ఈ లవ్ ఎట్ ఫస్ట్‌సైట్ ఇంకా ఉందండి. అది ఈ



అమ్మాయిని చూడగానే అర్థమైంది. తల నుంచి కాలి వేలి వరకు ఒక ఫీలింగ్ వచ్చింది మామ.. అంటూ సాగుతున్న డైలాగ్స్ యూత్ ఫుల్ స్టోరీతో ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు చెబుతున్నాయి. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం విడుదల కానుందని ఇప్పటికే మేకర్స్ తెలిపారు. ఈ మూవీని రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియో బ్యానర్లపై ఎస్ ఎస్ లలిత్ కుమార్‌తో కలిసి నయనతార తెరకెక్కిస్తోంది. ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, యోగి బాబు, సీమాన్, గౌరీ కిషన్, షారా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భవిష్యత్‌లో(2040) ప్రేమ ఎలా ఉండబోతుంది అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుందని టీజర్‌లో హింట్ ఇచ్చింది విఘ్నేశ్ శివన్ టీం.






## గాయపడ్డ సింహం..
## ఓ మంచి పాత్రలో కనిపిస్తా

నటుడు జెడి చక్రవర్తి కమల్ హాసన్ చేసినన్ని పాత్రలు సినీ చరిత్రలోనే ఎవరూ చేసి ఉండరని నటుడు జేడీ చక్రవర్తి అన్నారు. తరుణ్ భాస్కర్ ప్రధాన పాత్రలో కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గాయపడ్డ సింహం' మే 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలో జేడీ చక్రవర్తి కీలకపాత్రలో నటించారు. ఈ సినిమా ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ తన పాత్ర గురించి చెప్పారు. 'నటులందరికీ కమల్ హాసన్ నటనే ఒక బెంచ్‌మార్క్. ఆయన చేసినన్ని పాత్రలు ప్రపంచ సినీ చరిత్రలో ఎవరూ ఇప్పటివరకూ చేయలేదు. ఇకపై కూడా ఆయన్ని బీట్ చేయడం కష్టమే. ఒక నటుడిగా నేను ఆయనకు ఏ విషయంలోనూ సరితూగను. ఆయనకు రాని అదృష్టం నాకు ఈ సినిమా రూపంలో దక్కింది. ఇందులో నాది అంత గొప్ప పాత్ర. చాలా వేరియేషన్స్ ఉంటాయి. ఇప్పటివరకూ కమల్ హాసన్ కూడా చేయని పాత్ర ఇది. కెరీర్‌లో చాలామందికి జయాపజయాలు ఉండొచ్చు. కానీ, ప్రతిఒక్కరికీ కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్ర ఒకటి ఉంటుంది. నాకు 'మనీ', 'అనగనగా ఒక రోజు' చిత్రాలు ఎప్పటికీ ప్రత్యేకమే. మళ్లీ చాలా ఏళ్ల తర్వాత ఆ సినిమాల్లో పోషించిన లాంటి పాత్ర వచ్చింది' అని జేడీ చక్రవర్తి చెప్పారు. 'గాయపడ్డ సింహం'లో ఎంతోమంది దర్శకులు నటించారని ఇది దర్శకుల చిత్రమని ఆయన అన్నారు.



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం రిలీజ్‌కు ముందే టాలీవుడ్‌లో సంచలనాలు సృష్టిస్తుంది. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ అంచనాలను మరింత పెంచేలా ఓటీటీ హక్కుల విషయంలో భారీ డీల్ కుదిరినట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ సంస్థ

## పెద్ది డిజిటల్ హక్కుల కోసం
## నెట్‌ఫ్లిక్స్ పోటీ

నెట్‌ఫ్లిక్స్ 'పెద్ది' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల కోసం ఏకంగా రూ.130 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. తెలుగుతో పాటు ఇతర భాషల హక్కులు కలిపి ఈ డీల్ కుదిరిందని చెబుతున్నారు. ఒక తెలుగు సినిమా కేవలం ఓటీటీ రైట్స్ ద్వారానే ఇంత భారీ మొత్తాన్ని రాబట్టడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది.ఇంకా ఆసక్తికర విషయం ఏమిటంటే, సినిమా థియేటర్లలో సాధించే విజయాన్ని బట్టి అదనంగా రూ.20 కోట్ల బోనస్ ఇవ్వాలని కూడా నెట్‌ఫ్లిక్స్ ప్రతిపాదించిందట. అంటే 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిస్తే, మొత్తం డిజిటల్ డీల్ విలువ రూ.150 కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. ఇది రామ్ చరణ్‌కు ఉన్న గ్లోబల్ మార్కెట్ క్రేజ్‌ను మరోసారి నిరూపిస్తోందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సంగీతాన్ని ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు. ఈ కాంబినేషన్ సినిమాపై అంచనాలను మరింతగా పెంచింది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుని, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్ చరణ్ 'పెద్ది పహిల్వాన్'గా, అలాగే క్రికెటర్‌గా రెండు భిన్నమైన షేడ్స్‌లో కనిపించబోతున్నాడు. నటన, బాడీ లాంగ్వేజ్ పరంగా ఇది ఆయన కెరీర్‌లో మరో కొత్త ఛాలెంజ్‌గా భావిస్తున్నారు

## వారాణాసిలో మరో బాలీవుడ్ నటి ?




మహేష్ బాబు హీరోగా రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న అడ్వెంచర్ ఎపిక్ 'వారణాసి'. ఈ చిత్రాన్ని రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తుండగా, ఆర్. మాధవన్ కూడా ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇక ఈ మూవీ పై రోజుకో ఆసక్తికర వార్త బయటకు వస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో వేసిన భారీ వారణాసి సెట్‌లో మహేష్ బాబు (రుద్ర), ప్రియాంక చోప్రా (మందాకిని)లపై కీలక సన్నివేశాలను రాజమౌళి చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్ ముగియగానే ఒక గ్రాండ్ సాంగ్ షూటింగ్ జరగనుందని, అందులో మహేష్ బాబు సరసన నటించేందుకు మరో బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌ను చిత్రబృందం సంప్రదించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రియాంక చోప్రా తన పాత్ర కోసం ఒక అదిరిపోయే డ్యాన్స్ నెంబర్ ఉండాలని కోరగా, ఈ స్పెషల్ సాంగ్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సమాచారం. ఇక హాలీవుడ్ స్థాయి విజువల్స్ కోసం అంటార్కిటికా వంటి లొకేషన్లలో కూడా షూటింగ్ జరిపిన జక్కన్న, ఈ స్పెషల్ సాంగ్‌ను విజువల్ వండర్‌గా తీర్చిదిద్దబోతున్నారట. ఏప్రిల్ 7, 2027న ఉగాది కానుకగా విడుదల కాబోతున్న ఈ చిత్రం, భారతీయ సినిమా చరిత్రలో సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



## లవ్ ఇన్సూరెన్స్ ప్రేక్షకులకు నచ్చుతుంది: దిల్ రాజు

'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అంటూ ప్రేక్షకులను కొత్త కాన్సెప్ట్ మూవీతో అలరించేందుకు సిద్ధమయ్యారు ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి. వీరిద్దరూ జంటగా నటించిన ఈ చిత్రాన్ని విఘ్నేశ్ శివన్ తెరకెక్కించారు. నయనతార, ఎస్‌ఎస్ లలిత్ కుమార్ నిర్మించారు. ఈనెల 10న రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ వేడుకకు దిల్ రాజు, అనిల్ రావిపూడి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ.. ప్రదీప్ రంగనాథన్ నటించిన 'లవ్ టుడే' ప్రేక్షకులకు నచ్చుతుందని ముందే ఊహించినట్లు తెలిపారు. అందుకే తెలుగులో డబ్ చేయించినట్లు చెప్పారు.

# రాకాసకు మంచి ఓపెనింగ్స్



మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. తాజాగా ఆమె నిర్మించిన 'రాకాస' సినిమా విడుదలైన తొలి రోజునుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తోంది. 'రాకాస' చిత్రాన్ని ఓటీటీ సిరీస్‌లతో గుర్తింపు తెచ్చుకున్న మానస శర్మ తెరకెక్కించారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్ హీరోగా నటించగా, నయన్ సారిక హీరోయిన్‌గా మెప్పించారు. హారర్, కామెడీ, ఫాంటసీ మేళవింపుతో రూపొందిన ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, గెటప్ శ్రీను, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి కీలక పాత్రల్లో నటించారు. ఏప్రిల్ 3న గ్రాండ్‌గా విడుదలైన 'రాకాస' సినిమా, గ్లింప్స్, టీజర్, ట్రైలర్‌తో ముందుగానే మంచి అంచనాలు ఏర్పరచుకుంది. విడుదలైన తర్వాత ఆ అంచనాలను మించి ప్రేక్షకులను అలరించడంతో తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఓవర్సీస్‌లో కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది.ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'రాకాస' సినిమా కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.10.30 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. శుక్ర, శనివారాల్లో వచ్చిన రెస్పాన్స్ ఆదివారం మరింత పెరగడంతో వసూళ్లు వేగంగా పెరుగుతున్నాయి.
ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా, విడుదలైన తొలి 24 గంటల్లోనే 60 వేలకుపైగా టికెట్స్ అమ్ముడవడం విశేషం. డిఫరెంట్ ప్రమోషనల్ స్ట్రాటజీ కూడా సినిమాకు ప్లస్ అయిందని ట్రేడ్ సర్కిల్స్ అభిప్రాయపడుతున్నాయి.
ఇప్పటికే నిర్మాతగా 'కమిటీ కుర్రోళ్లు' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న నిహారిక, 'రాకాస'తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నట్లు కనిపిస్తోంది. జీ స్టూడియోస్ సమర్పణలో ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించిన తీరు ప్రశంసలు అందుకుంటోంది. సంగీత్ శోభన్ కామెడీ టైమింగ్, నయన్ సారిక గ్లామర్, సపోర్టింగ్ క్యాస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ కలిసి సినిమాకు మంచి ప్లస్ అయ్యాయి. ముఖ్యంగా హారర్ కామెడీ జానర్‌ను కొత్తగా ప్రెజెంట్ చేయడంపై ప్రేక్షకులు ప్రశంసలు కురిపిస్తున్నారు. 'రాకాస' సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి జోరు చూపిస్తూ, నిహారిక కొణిదెలను విజయవంతమైన నిర్మాతగా మరోసారి నిలబెడుతోంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said
k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.